APTEL 2009/31957




శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ 2 లో..

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ 2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 09- 07- 2025 | సంపుటి : 15 | సంచిక : 329 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## రాముడి జన్మస్థలం నేపాల్

- శివుడూ.. విశ్వామిత్రుడు కూడా మావారే
- నేపాల్ ప్రధాని ఓలి వివాదాస్పద వ్యాఖ్యలు



ఖాట్మండ్ :

శ్రీ రాముడు నేపాల్ వాసి అని, ఇక్కడే పుట్టాడని ఆయన జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడని ఆయన పేర్కొన్నారు. అలాగే భగవాన్ శంకర్, విశ్వామిత్ర మహర్షి కూడా ఇక్కడే పుట్టారని అన్నారు. అందుకు తగిన ఆధారాలు ఉన్నాయని అన్నారు. కాఠ్‌మాండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఓలి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడు నేపాల్‌లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ప్రశ్నించారు. రాముడు పుట్టిన స్థలం నేపాల్‌లోనే ఉందని, అది ఇప్పటికీ అక్కడే ఉందన్నారు. దీన్ని తాము అంతగా ప్రచారం చేయలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. అది కొందరిని బాధిస్తుందని తాను భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని పేర్కొన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నది

మిగతా 2వ పేజీలో..

## దేశంలో మధ్యతరగతి బతుకు ఇదీ!

- వాస్తవాలు బయటపెట్టిన అనలిస్ట్!
- తమ కంటే పైస్థాయిలో జీవిస్తున్న వారిని పోల్చుకొని ఆర్థికంగా కుదేలు
- ఈఎంఐల భారతం భారం సమస్య : వెల్త్ అడ్వైజర్ తపస్ చక్రబొర్తి
- ప్రజలు పన్నులు ,ద్రవ్యోల్బణం కంటే ఈఎంఐల భారం తాజా రిపోర్ట్స్
- భారతదేశంలో ప్రజల గృహ రుణం జీడీపీలో 42 శాతానికి చేరిక
- అప్పుల ఊబిలో కూరుకుపోయేలా ఆర్థిక అలవాట్లు
- కిరాణా సరుకులు కొనాలన్నా క్రెడిట్ కార్డులు గీకేస్తున్న పరిస్థితి
- పేపర్ వర్క్ లేని రుణం తీసుకోటం సాధారణమైన అంశంగా ఫీల్!

2 లో..

దేశంలోని మధ్యతరగతి ప్రజలు పన్నులు, ద్రవ్యోల్బణం వంటి వాటి కంటే పెద్ద ఈఎంఐల భారంతో బాధపడుతున్నారని తాజా రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఈఎంఐ ట్రాప్ భారతీయులను ఆర్థికంగా కుదేలు చేస్తోందని వెల్త్ అడ్వైజర్ తపస్ చక్రబొర్తి హెచ్చరించారు. మధ్యతరగతి ప్రజలు సంపాదించటం? అప్పులు చేయటం అప్పులు తిరిగి చెల్లించటం? ఇదే మళ్లీ మళ్లీ చేయటం? ఎలాంటి సేవింగ్స్ లేకపోవటం? క్రెడిట్ కార్డులు స్వైప్ చేస్తూ తమకు తెలియకుండానే మధ్యతరగతి భారతీయులు అప్పుల చట్రంలో చిక్కుకుంటున్నారు.





### అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- కారులో మంటలు చెలరేగడంతో నలుగురి దేహాలు బుగ్గి

అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. 2 లో..



### భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి

- పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కర దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను ముటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. 2 లో..



### దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

- లీగల్ టీమ్‌తో హైకోర్టులో కొట్లాడాలి
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రకు రాజాసింగ్ సవాల్

తాను డమ్మీని కాదని బిజెపి కొత్త అధ్యక్షుడు రామచంద్రరావు నిరూపించుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. డమ్మీ కాదని నిరూపించుకునేందుకు రామ్ చందర్ రావుకు ఇది మంచి అవకాశమన్నారు. చెరువును ఆక్రమించి అక్బరుద్దీన్ కట్టిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని.. లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఫాతిమా కాలేజ్ కూల్చేందుకు కొట్లాడాలని తెలిపారు. 2 లో..

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

- ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
- నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి..
- నియామకాలు సొంతవారికి
- ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా





ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :

తెలంగాణ ఉద్యమం, పోరాటం నీళ్ళు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంశాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. చర్చ కోసం ఓ కుర్చీలో సిఎం కోసం అంటూ

మిగతా 2వ పేజీలో..

## ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన



న్యూఢిల్లీ- నీలగిరివార్త :

న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ అయ్యారు. అందులో భాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయ్యారు. తెలంగాణకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరాచేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి మంగళవారం కలిశారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్–జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ–అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులో భాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596.61 కోట్లను త్వరగా

మిగతా 2వ పేజీలో..

## సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

- సీమ అభివృద్ధికి ఎన్టీఆర్ నుంచే కార్యక్రమాలు
- ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాల వారికి సాగునీటి సౌకర్యం
- వృధాగా పోతున్న 2వేల టీఎంసిలు వాడుకోవాలి
- శ్రీశైలంలో నాలుగు గేట్లు ఎత్తి నీటి విడుదల
- రైతు సంఘాలతో సమీక్ష.. మల్లన్నకు ప్రత్యేక పూజలు
- తెలుగు రాష్టాలు అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు



శ్రీశైలం- నీలగిరివార్త :

రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు.ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండిపోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. తన జీవితంలో ఇవాళ చాలా సంతోష కరమైన రోజు అని చంద్రబాబు అన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం శుభపరిణామమని చెప్పారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు నాలుగు గేట్లను సీఎం ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత నీటి వినియోగదారులతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. అంతకుముందు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక

మిగతా 2వ పేజీలో..

### సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన


- యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని వ్యాఖ్య
- క్షతగాత్రుల్లో చికిత్సపొందుతూ మరో ఇద్దరు మృతి



2 లో..

### నీట మునిగిన బ్యాంకుకు కాపలా

- బంగారం, నగదు దొంగల పాలుకాకుండా చర్యలు
- కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు
- వరదలతో హిమాచల్ అతలాకుతలం



2 లో..

## రైల్‌రోకో ట్రైలర్ మాత్రమే

- 42శాతం బిసి రిజర్వేషన్లపై కవిత

హైదరాబాద్- నీలగిరివార్త :




స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న మోసానికి

మిగతా 2వ పేజీలో..

## కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



మహబూబాబాద్- నీలగిరివార్త :

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్‌కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండు సార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు,

మిగతా 2లో..



### బిఆర్ఎస్ నిలదీస్తే గానీ కదలరా

- కల్వకుర్తి మోటర్లు ఆన్ చేయడం మా ఒత్తిడే
- మాజీమంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు

హైదరాబాద్- నీలగిరివార్త :

ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి నీళ్లు విడుదల చేయడం బిఆర్ఎస్ , కెసిఆర్ విజయం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక రాదా..తాము ప్రశ్నిస్తే తప్ప రైతుల నీటి సమస్యలు గుర్తు రావా.. అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత రెడ్డి రైతుల నోరు కొడుతున్నారు.. కడుపు కొడుతున్నరు

మిగతా 2వ పేజీలో..

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- కారులో మంటలుచెలరేగడంతో నలుగురి దేహాలు బుగ్గి

**హైదరాబాద్- నీలగిరివార్త :** అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది.ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు.

# భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి

పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కర దాడి

**భద్రాచలం- నీలగిరివార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా హుటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్తులు దాడి చేశారు. ఈవోతోపాటు ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

# దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

బిజెపి అధ్యక్షుడు రామచంద్రకు రాజాసింగ్ సవాల్

**హైదరాబాద్- నీలగిరివార్త :** తాను దమ్మిని కాదని బిజెపి కొత్త అధ్యక్షుడు రామచంద్రరావు నిరూపించుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. దమ్మి కాదని నిరూపించుకునేందుకు రామ్ చందర్ రావుకు ఇది మంచి అవకాశమన్నారు. చెరువును ఆక్రమించి అక్బరుద్దీన్ కట్టిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని.. లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఫాతిమా కాలేజ్ కూల్చేందుకు కొట్లాడాలని తెలిపారు. హైడ్రా వల్ల అనేక పేద కుటుంబాలు రోడ్ల పాలయ్యాయని.. పేదలకు ఒక న్యాయం, ఫాతిమా కాలేజ్ కు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫాతిమా కాలేజ్ కూల్చడానికి ధైర్యం చాలడం లేదా అని నిలదీశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.తన రాజీనామా లేఖను పూర్వ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ గతంలో సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్టానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని ఆయన అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

# సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన

క్షతగాత్రుల్లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి

**హైదరాబాద్- నీలగిరివార్త :** పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ-(ఎన్‌డిఎంఎ) బృందం పరిశీలించింది. అనంతరం నిర్వహణ లోపాలపై సిగాచీ యాజమాన్యంపై ప్రశ్నల వర్షం కురిపించింది. యాజమాన్యం సరిగ్గా సమాధానం ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ అధికారుల స్పందనపై బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. రసాయన పరిశ్రమ గురించి తమకు తెలుసని, పేలుడు ఎలా సంభవించిందో చెప్పాలని వ్యాఖ్యానించింది. ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా అంచనా వేసింది. ఇదిలావుంటే సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకూ 44 మంది ప్రాణాలు కోల్పోయారు. పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మృతి చెందారు. పనేషియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్, ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేశ్వర్ మృతి చెందారు. ఇవాళ ఇద్దరి మృతితో ఈ ఘటనలో ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 44కు చేరింది. మరోవైపు నేడు పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ- బృందం రానుంది. ఘటనా స్థలాన్ని కఉఃఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

# శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్‌ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు- పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శానిటైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటుకు ఆదే శించారు.

# సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

పూజలు చేశా. రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. పైనుంచి వచ్చిన జలాలతో 200 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో ఉంది. రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. సీమ స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా. సాగునీటి ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా రాయలసీమ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. జీడిపల్లికి నీరు తీసుకెళ్లే బాధ్యత మా ప్రభుత్వానిదే. ఈనెల 15 నాటికి ఆ ప్రాంతానికి నీరు రావాలని అధికారులకు టార్గెట్ విధించా. ఈనెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తాం. పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట.. అన్నీ మేమే తెచ్చాం. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలనేది నా లక్ష్యం అన్నారు. మేం చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది. దీంతో రెండు రాష్ట్రాల రైతాంగానికి మేలు జరుగుతుంది. రాయలసీమకు నీళ్లు వస్తున్నాయంటే పోలవరం వల్లే. సీమకు ఏమేం చేయాలో నా వద్ద బ్లూప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని రోడ్ల వ్యవస్థ ఈ ప్రాంతంలో ఉంది. గతంలో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తినేవాళ్లం. పాలిష్డ్ రైస్ తిని చాలా మంది షుగర్ వ్యాధి తెచ్చుకుంటున్నారు. ఇప్పుడంతా ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు.. చిరుధాన్యాలు తింటున్నారు.కూరగాయలు, పండ్ల వినియోగం క్రమంగా పెరుగుతోంది. అన్ని రకాల పండ్లు పండే ప్రాంతం రాయలసీమ. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్నాయని చంద్రబాబు అన్నారు.

# ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతా

ఎక్స్ వేదికగా ఎద్దేవా చేసిన అసద్

**హైదరాబాద్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్తాన్, ఇజ్రాయిల్ ప్రతిపాదించడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇద్దరూ డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ప్రతిపాదించారని, అయితే మునీర్ భారతదేశంలో ఉగ్రవాదులను పంపించే కీలక వ్యక్తి అయితే, నెతన్యాహు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుండి పారిపోయిన వ్యక్తి, అని అతను పాలస్తీనియన్లపై బహిరంగంగా మారణహోమానికి పాల్పడ్డాడని అసదుద్దీన్ ఆరోపించారు. వీరిద్దరి చర్యలకు యుఎస్‌ఎ ఆమోదం ఉందని అసదుద్దీన్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# దేశంలో మధ్యతరగతి బతుకు ఇదీ!

- వాస్తవాలు బయటపెట్టిన అనలిస్ట్!
- తమ కంటే పైస్థాయిలో జీవిస్తున్న వారిని పోల్చుకొని ఆర్థికంగా కుదేలు
- ఈఎంఐల భారతం భారం సమస్య : వెల్త్ అడ్వైజర్ తపస్ చక్రబోర్తి
- ప్రజలు పన్నులు ,ద్రవ్యోల్బణం కంటే ఈఎంఐల భారం తాజా రిపోర్ట్స్
- భారతదేశంలో ప్రజల గృహ రుణం జీడీపీలో 42 శాతానికి చేరిక
- అప్పుల ఊబిలో కూరుకుపోయేలా ఆర్థిక అలవాట్లు
- కిరాణా సరుకులు కొనాలన్నా క్రెడిట్ కార్డులు గీకేస్తున్న పరిస్థితి
- పేపర్ వర్క్ లేని రుణం తీసుకోటం సాధారణమైన అంశంగా ఫీల్!



**చెన్నూరి అన్వేషి, ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

భారతదేశంలో ఎక్కువమంది ప్రజలు మధ్యతరగతిలో మగ్గిపోతున్నారు. మధ్యతరగతి ప్రజలు తమ కంటే పై స్థాయిలో జీవిస్తున్న వారిని అందుకోవటానికి చేసే ప్రయత్నం వారిని ఆర్థికంగా కుదేలు చేస్తోంది. ఈ క్రమంలో వారి ఆర్థిక అలవాట్లు అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తున్నాయి. పరువు కోసం పాకులాడే మధ్యతరగతి ప్రజలు తమకు వస్తున్న ఆదాయాన్ని అవసరాలకు సరిపెట్టడం అదే సమయంలో ఇతర కోరికలు, లగ్జరీలకు అప్పుల మీద అప్పులు చేయటం చూస్తూనే ఉన్నాం. దేశంలోని మధ్యతరగతి ప్రజలు పన్నులు, ద్రవ్యోల్బణం వంటి వాటి కంటే పెద్ద ఈఎంఐల భారంతో బాధపడుతున్నారని తాజా రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఈఎంఐ ట్రాప్ భారతీయులను ఆర్థికంగా కుదేలు చేస్తోందని వెల్త్ అడ్వైజర్ తపస్ చక్రబొర్తి హెచ్చరించారు. మధ్యతరగతి ప్రజలు సంపాదించటం? అప్పులు చేయటం అప్పులు తిరిగి చెల్లించటం? ఇదే మళ్లీ మళ్లీ చేయటం? ఎలాంటి సేవింగ్స్ లేకపోవటం? క్రెడిట్ కార్డులు స్వైప్ చేస్తూ తమకు తెలియకుండానే మధ్యతరగతి భారతీయులు అప్పుల చట్రంలో చిక్కుకుంటున్నారు. ఫోన్ కొనాలన్నా ఈఎంఐ, ఫ్రిడ్జ్ కావాలన్నా ఈఎంఐ, ఏసీ సోఫా సినిమా టిక్కెట్లు, విమాన ప్రయాణాలకూ ఈఎంఐ వాడేస్తున్నారు మధ్యతరగతి ప్రజలు. కనీసం కిరాణా సరుకులు కొనాలన్నా క్రెడిట్ కార్డులు గీకేస్తున్నారు. ఎలాంటి పేపర్ వర్క్ లేకుండా రుణం రావటంతో చాలా మంది లోన్ తీసుకోవటాన్ని ప్రజలు సర్వసాధారణమైన అంశంగా ఫీల్ అవుతున్నారు. కానీ పరిస్థితులు వాస్తవం కంటే దారుణంగా దిగజారుతున్నాయి. భారతదేశంలో ప్రజల గృహ రుణం జీడీపీలో 42 శాతానికి చేరుకోవటం ఆందోళన కలిగిస్తోంది. అలాగే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులపై వచ్చే రుణాలు, బైనౌ పే లేటర్, పే లేటర్ సర్వీసులు పరిస్థితులను మరింతగా దిగజారుస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశంలో ఉన్న 70 శాతం ఐఫోన్లు ఈఎంఐలపై కొన్నవే అనే విషయం చూస్తుంటేనే పరిస్థితి అర్థమౌతుంది. చిన్న రుణాలు తీసుకుంటున్న వారిలో 11 శాతం తిరిగి వాటిని చెల్లించటంలో విఫలం అవుతున్నారని తేలింది. ఈ పరిస్థితుల్లో ఒక్కో లేయర్ రుణాలను పేర్చుకుంటూ మధ్యతరగతి భారతీయులు కోలుకోలేని రుణాల ఊబిలోకి జారుకుంటున్నారని చక్రబొర్తి చెప్పారు. క్రెడిట్ కార్డ్ బిల్లులు, ఫోన్ ఈఎంఐ, బైక్ ఈఎంఐ అంటూ నెలకి కనీసం రూ.25వేల వరకు వచ్చిన ఆదాయాన్ని చెల్లింపులకు వాడుతున్నారు ప్రజలు. దీంతో ఎలాంటి సేవింగ్స్ లేక ఉత్తి చేతులతో మిగులుతున్నారని హెచ్చరించారు. ఇలాంటి సమయంలో అనుకోకుండా అనారోగ్యం ఏర్పడితే ఇక అంతే జీవితం మొత్తం తలకిందులైపోతుందని హెచ్చరించారు. ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన సమస్య కాదని మధ్యతరగతి ప్రజలు చేస్తున్న పనులు దేశాభివృద్ధిని కూడా దెబ్బతీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వస్తున్న ఆదాయంలో ఈఎంఐలు 40 శాతం కంటే తక్కువగా ఉండేలా మధ్యతరగతి భారతీయులు జాగ్రత్త పడాలని సూచించారు. అలాగే కనీసం అత్యవసరాలకు ఎమర్జెన్సీ ఫండ్ ఏర్పాటుకు నెలకు రూ.500 వెచ్చించాలన్నారు. అందరి ముందూ గొప్పగా ఉన్నతంగా జీవిస్తున్నట్లు కనిపించటం కోసం రుణాలు తీసుకుని విలాసాలకు పోవద్దని చక్రబొర్తి మరీమరీ హెచ్చరించారు. వీలైనంత త్వరగా డబ్బును సేవ్ చేయటం, సరైన మార్గాల్లో పెట్టుబడులు పెట్టడం వంటి అలవాట్లను నేర్చుకోవాలన్నారు. ఒత్తిడితో జీవితాన్ని గడపటం సాధారణమైన అంశం కాదని రుణాలను చెల్లించకుండా జీవించటం సక్సెస్ కాదన్నారు. మంచి జీవితం కోసం చేసే పరుగులో అప్పుల ఊబిలో పడొద్దన్నారు. ఎక్కువ సంపాదించటం కంటే ఎక్కువ దాచుకోవటంలోనే ఆర్థికంగా స్వేచ్ఛ లభిస్తుందని మధ్యతరగతి ప్రజలు గుర్తుంచుకోవాలి.

# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

**హైదరాబాద్- నీలగిరివార్త :**

జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాఫ్లేహ్ పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఐ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు-వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక పక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు




ఇ1-స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ-లు పూర్తయిన తర్వాత అక్టోబర్-నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు- ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# నీట మునిగిన బ్యాంకుకు కాపలా

- బంగారం, నగదు దొంగల పాలుకాకుండా చర్యలు
- కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు
- హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం

**సిమ్లా- నీలగిరివార్త :**

హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్త నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టు-కొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా



అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో.. మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో ఇళ్లు దానికింద నేలమట్టం అయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయని ఆయన వెల్లడించారు. ఇళ్లు ధ్వంసం కావడంతో గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనాదేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. సర్వం కోల్పోవడంతో అంతా నిరాశలో మునిగిపోయారు. కొందరు హైబీపీతో బాధ పడుతున్నారు.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

మొదటిపేజీ తరువాయి..

ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు. రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు.

# రాముడి జన్మస్థలం నేపాల్

మొదటిపేజీ తరువాయి..

కాదని, వాల్మీకి రాసిన రామాయణంలోనే ఇది కూడా ఉందన్నారు.ఇక, గతంలోనూ ఓలి ఇలాంటి వివాదాస్పద ప్రకటనలే చేశారు. 2020లో అయోధ్య తమ దేశంలోని చిత్వాన్‌లోని థోరిలో ఉందని పేర్కొన్నారు. ఇక్కడే రాముడు పుట్టాడని అన్నారు. అలాగే దశరథుడు పుత్రకామేష్ఠి యాగం చేసిన ప్రాంతం కూడా తమ దేశంలోనే ఉందన్నారు. అప్పట్లో ఓలి చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈక్రమంలో నేపాల్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. ఎవరి మనోభావాలు దెబ్బతీయడానికి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేసింది. రాముడు జన్మస్థలంపై అనేక అభిప్రాయాలు ఉన్నాయని.. రామాయణంపై విస్తృతమైన సాంస్కృతిక, భౌగోళిక అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని మాత్రమే చెప్పారని తెలిపింది.

# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

మొదటిపేజీ తరువాయి..

మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు- చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్షయం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు-ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# బిఆర్‌ఎస్ నిలదీస్తే గానీ కదలరా

మొదటిపేజీ తరువాయి..

అంటే గాని ఆలోచన రాదా..లక్షలాదిగా రైతులతో తరలి వచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటే గాని చలనం ఉండదా..? అని నిలదీశారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరదను ఒడిసిపట్టాల్సింది పోయి, విడిచిపెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఇకనైనా రాజకీయకక్ష సాధింపు చర్యలపై దృష్టి పెట్టడం మానేసి రైతాంగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కల్వకుర్తి వలే, కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి, రిజర్వాయర్లు నింపి పొలాలకు నీళ్లు మళ్లించాలని బిఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# రైల్‌రోకో ట్రైలర్ మాత్రమే

మొదటిపేజీ తరువాయి..

నిరసనగా, బిసి బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు- ప్రకటించారు. రైల్ రోకో కేవలం -ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి కవిత మాట్లాడారు. రైల్ రోకోకు మద్దతు, బిసి రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు. తాము ఒబిసిని అని చెప్పుకునే ప్రధాని మోదీకి ఆ వర్గాలకు న్యాయం చేసే అవకాశం లభించిందని, తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్ల తరహాలో తెలంగాణ బిసి బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ప్రతిపాదించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 9-7-2025

03



## వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి : సి డి సి చైర్మన్ సుంకర



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు అన్నారు. దివంగత వైయస్సార్ 76వ జయంతి వేడుకలను చీలికాడ మండల కేంద్రంలో నిర్వహించారు. ముందుగా విగ్రహానికి పూమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకునే సంక్షేమ పథకాలు అమలు చేసింది ఒక్క డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రాణాలు పోసేందుకు 108, పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి లక్షలాదిమంది ప్రాణాలు కాపాడారని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి పార్టీలకతీతంగా గుండెల్లో చోటు సంపాదించుకున్నారన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి ఇక మనము చూడలేమని అటువంటి వ్యక్తి ఆశే సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పరవాడ మహేష్, మండల పార్టీ అధ్యక్షులు గొల్లవిల్లి రాజబాబు, ఎంపీపీ కొరచా జయమ్మ, షేక్ సూర్యనారాయణ, పరవాడ అప్పారావు, కరగాన శివకుమార్, లాలం జానకిరామ్, లాలం శివకుమార్, సిరికి బలరాం, పరవాడ ప్రసాద్, పాతాళం చిన్నమనాయుడు, తో పాటు పలువురు కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా రూ.2 లక్షల సబ్బిడి రుణాలు ఇవ్వాలి



అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నిక సందర్భంగా చేతి వృత్తి దారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని చేతివృత్తి దారుల సమాఖ్య జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు.మంగళవారం ఆర్ డి వో కార్యాలయంలో ఏ వో శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అప్లై చేసుకున్న చేతి వృత్తి దారులందరికీ వయస్సుతో నిమిత్తం లేకుండా స్వంత పూచికత్తుతో బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా రూ.2 లక్షలకు తగ్గకుండా సబ్బిడి రుణాలు ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి వాగ్దానాలతోపాటు సూపర్ సిక్స్ వాగ్ధానాలను చేతి వృత్తి దారులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన చేతి వృత్తిదారులకు పెన్షన్లు మంజూరు చేయాలని,సామాజిక అణిచివేతతో కులం పేరుతో చేస్తున్న దాడులనుండి కాపాడడానికి సామాజిక భద్రతా చట్టాన్ని తీసుకొని వచ్చి అమలు చేసి చేతి వృత్తిదారులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమం లో గొర్లి వెంకటేశ్వర్లు ఏ. కోటిశ్వరరావు,జి నాగభూషణం పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కేంద్రంలో అన్నా క్యాంటిన్‌లు ఏర్పాటు చెయ్యాలి

### బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు



అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయినా అన్నా క్యాంటిన్ ల ఏర్పాటుకు జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు విజ్ఞప్తి చేసారు, జిల్లా కేంద్రం అయినా పాడేరు, పర్యాటక ప్రాంతం అయినా అరకులో నిత్యం ప్రజలు, పర్యాట కులు, విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తుంటారన్నారు, ముఖ్యంగా పాడేరు ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో స్పందన కొరకు మారుమూల గిరిజన గ్రామాల నుంచి నిత్యం వందల మంది రాకపోకలు సాగిస్తుంటారన్నారు, పాడేరు లో చూసుకుంటే అల్పాహారం చేద్దాం అంటే 35 రూపాయలు నుంచి 40 రూపాయలు, లేదా మధ్యాహ్న భోజనం చెయ్యాలనుకుంటే 70 రూపాయలు నుంచి 120 రూపాయలు వరకు ఖర్చు పెట్టె స్థోమత నిరుపేద గిరిజన ప్రజలకు గాని, సామాన్య విద్యార్థులకు గాని లేదన్నారు, విశాఖపట్నం వంటి అభివృద్ధి చెందిన నగరంలో ఏ మూలకు వెళ్లిన మూడు నాలుగు హొటల్‌లు, రెస్టారెంట్‌లు ఉన్నాకూడా, అక్కడ నాలుగు అన్నా క్యాంటిన్ లు ఉన్నా యని పేర్కొన్నారు, కావున నిత్యం రాకపోకలు సాగించే పాడేరు, అరకు, చింత పల్లి కేంద్రల్లో ప్రజలకు అందుబాటులో అన్నా క్యాంటిన్‌లు ఏర్పాటు చేస్తే పేద, మధ్య తరగతి గిరిజన, సామా న్య ప్రజలకు, యువత కు, విద్యార్థులకు, పర్యాటకులకు ఎంతో ఆసరా కల్పించిన వారుగా నిల వచ్చు అని అన్నారు, కావున జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు స్పందించి అల్లూరి సీతారామరాజు జిల్లాలో అన్నా క్యాంటిన్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అయనలో కోరారు.

## అందుబాటులోకి అంబులెన్స్ సేవలు




చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి లో అంబులెన్స్ సేవలను మంగళ వారం నుండి అందుబాటు లోకి తీసుకువచ్చినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. చిరికి దినేష్ తెలిపారు. గతంలో అనకాపల్లి ఎం.పి. గా వుండే ముత్తంశెట్టి శ్రీనివాసరావు నిధులు తో సమకూర్చిన అంబులెన్స్ కొద్ది రోజులుకే నిర్వాహణ భారంతో మూలకు చేరింది. తిరిగి మళ్లీ మరమ్మత్తులు చేపట్టి అందుబాటు లోకి తీసుకు వచ్చామన్నారు. అత్యవసర, ప్రమాద సమయాల్లో ఇక్కడకు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అంబులెన్స్ నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# దేశంలో మధ్యతరగతి బతుకు ఇదీ!

## వాస్తవాలు బయటపెట్టిన అనలిస్ట్!

**తమ కంటే పై స్థాయిలో జీవిస్తున్న వారికి పోల్చుకొని ఆర్థికంగా కుదేలు**

**ఈఎంఐల భారతం భారం సమస్య వెల్త్ అడ్వైజర్ తపన్ చక్రబోర్తి**

**ప్రజలు పన్నులు,ద్రవ్యోల్బణం కంటే ఈఎంఐల భారం తాజా రిపోర్ట్స్**

**భారతదేశంలో ప్రజల గృహ రుణం జీడీపీలో 42 శాతానికి చేరిక**

**అప్పుల ఊబిలో కూరుకుపోయేలా ఆర్థిక అలవాట్లు**

**కిరాణా సరుకులు కొనాలన్నా క్రెడిట్ కార్డులు గీకేస్తున్న పరిస్థితి**

**పేపర్ వర్క్ లేని రుణం తీసుకోటం సాధారణమైన అంశంగా ఫీల్!**

చెన్నూరి అన్వేషి ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

భారతదేశంలో ఎక్కువమంది ప్రజలు మధ్యతరగతిలో మగ్గిపోతున్నారు. మధ్యతరగతి ప్రజలు తమ కంటే పై స్థాయిలో జీవిస్తున్న వారిని అందుకోవటానికి చేసే ప్రయత్నం వారిని ఆర్థికంగా కుదేలు చేస్తోంది.ఈ క్రమంలో వారి ఆర్థిక అలవాట్లు అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తున్నాయి. పరువు కోసం పాకులాడే మధ్యతరగతి ప్రజలు తమకు వస్తున్న ఆదాయాన్ని అవసరాలకు సరిపెట్టడం అదే సమయంలో ఇతర కోరికలు, లగ్జరీలకు అప్పుల మీద అప్పులు చేయటం చూస్తూనే ఉన్నాం.దేశంలోని మధ్యతరగతి ప్రజలు పన్నులు, ద్రవ్యోల్బణం వంటి వాటి కంటే పెద్ద ఈఎంఐల భారంతో బాధపడుతున్నారని తాజా రిపోర్ట్స్ చెబుతున్నాయి.



ఈఎంఐ ట్రాప్ భారతీయులను ఆర్థికంగా కుదేలు చేస్తోందని వెల్త్ అడ్వైజర్ తపన్ చక్రబొర్తి హెచ్చరించారు.

మధ్యతరగతి ప్రజలు సంపాదించటం→ అప్పులు చేయటం అప్పులు తిరిగి చెల్లించటం→ ఇదే మళ్లీ మళ్లీ చేయటం→ ఎలాంటి సేవింగ్స్ లేకపోవటం→ క్రెడిట్ కార్డులుస్వైప్ చేస్తూ తమకు తెలియకుండానే మధ్యతరగతి భారతీయులు అప్పుల చట్రంలో చిక్కుకుంటున్నారు.

ఫోన్ కొనాలన్నా ఈఎంఐ, ఫ్రిజ్ కావాలన్నా ఈఎంఐ, ఏసీ సోఫా సినిమా టిక్కెట్లు, విమాన ప్రయాణాలకూ ఈఎంఐ వాడేస్తున్నారు మధ్యతరగతి ప్రజలు. కనీసం కిరాణా సరుకులు కొనాలన్నా క్రెడిట్ కార్డులు గీకేస్తున్నారు. ఎలాంటి పేపర్ వర్క్ లేకుండా రుణం రావటంతో చాలా మంది లోన్ తీసుకోవటాన్ని ప్రజలు సర్వసాధారణమైన అంశంగా ఫీల్ అవుతున్నారు. కానీ పరిస్థితులు వాస్తవం కంటే దారుణంగా దిగజారుతున్నాయి.

భారతదేశంలో ప్రజల గృహ రుణం జీడీపీలో 42 శాతానికి చేరుకోవటం ఆందోళన కలిగిస్తోంది. అలాగే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులపై వచ్చే రుణాలు, బైనౌ పే లేటర్, పే లేటర్ సర్వీసులు పరిస్థితులను మరింతగా దిగజారుస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశంలో ఉన్న 70 శాతం ఐఫోన్లు ఈఎంఐలపై కొన్నవే అనే విషయం చూస్తుంటేనే పరిస్థితి అర్థమౌతుంది. చిన్న రుణాలు తీసుకుంటున్న వారిలో 11 శాతం తిరిగి వాటిని చెల్లించటంలో విఫలం అవుతున్నారని తేలింది.

ఈ పరిస్థితుల్లో ఒక్కో లేయర్ రుణాలను పేర్చుకుంటూ మధ్యతరగతి భారతీయులు కోలుకోలేని రుణాల ఊబిలోకి జారుకుంటున్నారని చక్రబొర్తి చెప్పారు. క్రెడిట్ కార్డ్ బిల్లులు,



ఫోన్ ఈఎంఐ, బైక్ ఈఎంఐ అంటూ నెలకి కనీసం రూ.25వేల వరకు వచ్చిన ఆదాయాన్ని చెల్లింపులకు వాడుతున్నారు ప్రజలు. దీంతో ఎలాంటి సేవింగ్స్ లేక ఉత్తి చేతులతో మిగులుతున్నారని హెచ్చరించారు. ఇలాంటి సమయంలో అనుకోకుండా అనారోగ్యం ఏర్పడితే ఇక అంతే జీవితం మొత్తం తలకిందులై పోతుందని హెచ్చరించారు. ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన సమస్య కాదని మధ్యతరగతి ప్రజలు చేస్తున్న పనులు దేశాభివృద్ధిని కూడా దెబ్బతీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.వస్తున్న ఆదాయంలో ఈఎంఐలు 40 శాతం కంటే తక్కువగా ఉండేలా మధ్యతరగతి భారతీయులు జాగ్రత్త పడాలని సూచించారు. అలాగే కనీసం అత్యవసరాలకు ఎమర్జెన్సీ ఫండ్ ఏర్పాటుకు నెలకు రూ.500 వెచ్చించాలన్నారు. అందరి ముందూ గొప్పగా ఉన్నతంగా జీవిస్తున్నట్లు కనిపించటం కోసం రుణాలు తీసుకుని విలాసాలకు పోవద్దని చక్రబొర్తి మరీమరీ హెచ్చరించారు. వీలైనంత త్వరగా డబ్బును సేవ్ చేయటం, సరైన మార్గాల్లో పెట్టుబడులు పెట్టడం వంటి అలవాట్లను నేర్చుకోవాలన్నారు. ఒత్తిడితో జీవితాన్ని గడపటం సాధారణమైన అంశం కాదని రుణాలను చెల్లించకుండా జీవించటం సక్సెస్ కాదన్నారు. మంచి జీవితం కోసం చేసే పరుగులో అప్పుల ఊబిలో పడొద్దన్నారు. ఎక్కువ సంపాదించటం కంటే ఎక్కువ దాచుకోవటంలోనే ఆర్థికంగా స్వేచ్ఛ లభిస్తుందని మధ్యతరగతి ప్రజలు గుర్తుంచుకోవాలి.

## పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ,108 పరిచయం చేసింది వైయస్సార్

### మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి

దేవరాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

మాడుగుల నియోజకవర్గం,దేవరాపల్లి మండలం, తెనుగపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సభ్యులు బూడి ముత్యాలనాయుడు పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జన్మదిన వేడుకల్లో పాల్గొని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి అక్కడ గ్రామ ఉప సర్పంచ్ కాటిపాము పెదనాయుడు ఏర్పాటు చేసిన చీరలు పేదప్రజలకు వారి చేతుల మీదుగా (వస్త్ర దాణం) చీరలు పంపిణీ చేసి అనంతరం దేవరాపల్లి గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు చింతల బుల్లిలక్ష్మి,దేవరాపల్లి మండల జడ్పీటీసీ కర్రి సత్యం ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఊర్రోకుల గంగాభవాని, పంచాడ సింహాచలం నాయుడు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు వరదపురెడ్డి లలితా నాయుడు జిల్లా



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు వేచలపు శ్రీవాణి ,జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాము ,జిల్లా కార్యదర్శి దాసరి సంతోష్ కుమార్, దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు ,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు దేముడు నాయుడు, చల్లా నాయుడు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెలుగులో సి.సి. వివోల అవినీతిపై విచారణ



డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని గసభ, సొవ్వా వీవోల పరిధిలోని గిరిజన గ్రామాల్లో జరిగిన వెలుగు అవినీతిపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో డివిజన్ పంచాయతీ అధికారి కుమార్ నేతృత్వాన మంగళవారం విచారణ చేపట్టారు. ఆయా వీవోల పరిధిలోని గసభ, మొర్రిగుడ, లోగిలి, జంగిడివలస, అడ్రగుడ గ్రామాల డ్వాక్రా సంఘ మహిళలు జిల్లా కలెక్టర్ దినేష్కుమార్కు గడిచిన ఆరు మాసాల క్రితం ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన విచారణ అధికారిగా డీఎల్పీవో కుమార్ను నియమించారు. డ్వాక్రా సంఘల మహిళలు తీసుకున్న రుణాల చెల్లింపుపై పూర్తి విచారణ చేపట్టారు. 2014-19లో ఎస్టీ సబ్ ప్లాన్, స్త్రీనిధి, వీఓఆర్ఎఫ్ ద్వారా రూ.20వేల నుంచి రూ.50వేలు వరకు డ్వాక్రా మహిళలు రుణాలు తీసుకున్నారు. తీసుకున్న రుణాలను నెలవారి వాయిదాలుగా వెలుగు సీసీలకు చెల్లించారు. రసీదును పొంది రుణాలను చెల్లించారు. ఆయా వీవోల పరిధిలోని వెలుగు సీసీలు డ్వాక్రా సంఘాల



మహిళల నుంచి తీసుకున్న నగదును మండల మహిళ సమాఖ్య ఖాతాకు జమ చేయలేదు. గతేడాది బ్యాంకు అధికారులు రుణాలు చెల్లించాలని డ్వాక్రా సంఘాల మహిళలకు నోటీసులను జారీ చేశారు. తీసుకున్న రుణాలను వాయిదాలుగా పూర్తి చెల్లించి రసీదులను పొందడం జరిగిందని వెలుగు ఏపీవోకు ఫిర్యాదు చేశారు. మండల స్థాయిలో విచారణ చేపట్టగా సుమారు రూ.12 లక్షల 90వేల690 రూపాయలు అవినీతి జరిగిందని నిర్ధారించారు. తాము తీసుకున్న రుణాలను చెల్లించిన రుణాలను బ్యాంక్ అధికారులు తమకు చెల్లించాలంటూ నోటీసులు రావడంతో, కంగుతున్న డ్వాక్రా మహిళా సభ్యులు జిల్లా కలెక్టర్ను ఆశ్రయించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెలుగులో చోటు చేసుకున్న అవినీతిపై విచారణ అధికారిగా డీఎల్పీవోను డి ఎల్ పి ఓ కుమార్ ఇక్కడి మండలంలోని విచారణ చేపట్టారు. విచారణలో అవినీతికి పాల్పడిన వెలుగు సిసి వివో లపై చర్యలు తీసుకొని, తాము చెల్లించిన బ్యాంకు రుణాలను రికవరీ చేయాలని మొరపెట్టుకోవడం జరిగిందని అవినీతికి పాల్పడిన సీసీలపై చర్యలు తీసుకోవాలని ఆయాపంచాయతీలడ్వాక్రామహిళలుడిమాండ్ చేశారు.

## సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని కూటమి నేతలు అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని తురువోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాత్రిని సురేష్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడమే కాకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి: ఎంఈఓ రమణ



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి 2 బి.వి.రమణ తెలిపారు. మంగళవారం చీడికాడ మండలము జైతవరం నర్సరీ వద్ద మండల విద్యాశాఖ అధికారి రమణ 5000 మొక్కలు పంపిణీ చేశారు. ఎవరికి ఎన్ని మొక్కలు కావాలన్నా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు వారు వచ్చి మొక్కలు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి బొంజబాబు పాల్గొన్నారు.

# సమ్మెకు కెవిపిఎస్ మద్దతు



నీలగిరి వార్త నారాయణఖేడ్ జూలై 8 :
పది గంటలు పని చేయాలని 282.తీసుకొచ్చిన జీవోను ఉపసవరించుకోవాలని నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని ఈ నెల 9 న జరిగే సమ్మె లో కార్మికులు కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని. కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొఠారి నర్సింలు, సిఐటియు జిల్లా నాయకులు ఎన్ ,రమేష్ లు అన్నారు మంగళవారం నారాయణఖేడ్ లో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై ఉక్కు పాదం మోపుతో బడా కార్పొరేట్ అంబానీ ఆదాని వాళ్లకోసం 10 గంటలు పని చేయాలని నాలుగు లేబర్ కోట్లు తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవో తీసుకొస్తూ అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి నిరసిస్తూ ఈనెల తొమ్మిదినాడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం కోసం మున్సిపల్ జిపి ఆశ అంగన్వాడి ఉద్యోగస్తులు, సామాజిక ప్రసంగాలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని 'సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బాబురావు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు పరిశుభ్రతే ప్రాధాన్యం

### ఎన్.ఎం.ఈ.పి. సబ్ యూనిట్ అధికారి ఎస్.వి రమణ




చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి
డెంగ్యూ వ్యాధి నివారణకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతే ప్రాధాన్యమని చోడవరం ఎన్.ఎం.ఈ.పి సబ్ యూనిట్అధికారి ఎస్.వి.రమణ తెలియజేశారు. డెంగ్యూ నివారణ మాసోత్సవాలలో భాగంగా మంగళవారం సి.హెచ్.సిలో ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ మేరకు సబ్ యూనిట్ అధికారి రమణ మాట్లాడుతూ కలుషిత, వాడుక నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని తెలిపారు. నివాసిత ప్రాంతాల్లో బకెట్లు, డ్రమ్ములు, .... చెత్తా చెదారం, వదిలేసిన కొబ్బరి బొండాలు, చిప్పలు, వాడేసిన టైర్లలో నీరు నిల్వతో డెంగ్యూ వ్యాధికారక దోమలు వ్యాప్తి చెందుతాయని, అటువంటి వాటిలో నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి సత్య దీపిక, ఎం.పి.హెచ్.ఓ. బి.రవి కుమార్, హెచ్.వి. పద్మ, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మహానేత డా. వైస్సార్ 76వ జయంతి వేడుకలు



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి
వైసీపీ కమిటీ ఆధ్వర్యంలో దివంగత సీ.ఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి చోడవరం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తూరులో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ వైస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్సమెంట్, ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ పథకాలతో నేటికి ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలియజేశారు. అనంతరం మహిళలు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో చోడవరం ఎంపీపీ గాడి కాసమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏడువాకు సత్యారావు, మాజీ జడ్పిటిసి బొడ్డేడ సూర్యనారాయణ వైసీపీ సీనియర్ నాయకులు దొడ్డి వెంకటరావు (డివి ఆర్) తదితరులు పాల్గొన్నారు. విశాలాంధ్ర రూరల్ : మండలంలోని గాంధీ గ్రామం సర్పంచ్ గాడి అప్పారావు అధ్యక్షతన వైయస్సార్ 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాశమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు అతికింశెట్టి వెంకట్రావు వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.

# జంగిడి వలస పాఠశాలలు ఉపాధ్యాయుని నియమించాలి



డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి
మండలంలోని గసబ పంచాయతీ జంగిడివలస జీపిఎస్ పాఠశాలలో ఉపాద్యాయుడునీ నియమించాలి. స్థానిక విద్యాశాఖ అధికారి సుందర్ రావు గసభ మాజీ సర్పంచ్ బాంగి సురేష్ కుమార్, వార్డు మెంబర్లు పి.సత్యనారాయణ కె .కృష్ణ లు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల తెరిచి నెలరోజులు గడు స్తున్నా పాఠశాలలో ఉపాద్యాయుడు నియమించకపోవడం దారుణమన్నారు. పాఠశాలలో ఉపాద్యాయుడు లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారనీ చెప్పారు. ఈ పాఠశాలలో జంగిడివలస, అడ్రగుడ గ్రామాల విద్యార్థులు సుమారు 30మంది పిల్లలు చదువు కుంటున్నారనీ వెంటనే ఉపాద్యాయుడు నియమించి మా పిల్లల విద్య భవిష్యత్తు కాపాడాలని వారు కోరారు.

# బీజేవైఎం దుండగులపై అట్రాసిటి కేసు నమోదు చేయాలి

### దాడికి పురిగొలిపిన టీచర్ రవిబాబును సస్పెండ్ చేయాలి

### దళిత గిరిజన సంఘాల డిమాండ్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జూలై 08:
మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని ఇంగ్లీషు ఉపాధ్యాయుడు నరేందర్ నాయక్ పై దాడికి ప్రయత్నించిన బీజేవైఎం దుండగులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని,దాడికి పురిగొలిపిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు మనువాది రవిబాబు ను సస్పెండ్ చేయాలని దళిత గిరిజన సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. మంగళవారం నాడు మెదక్ టీఎన్జీవో భవన్ లో సమావేశమైన దళిత గిరిజన సంఘాల జేఏసీ బూరుగుపల్లి సంఘటన తీవ్రంగా ఖండించింది. పాఠశాలల్లో లౌకికవాద,ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసి స్కూల్ లోకి చొరబడి గిరిజన ఉపాధ్యాయుడి పై దాడికి ప్రయత్నించి పాఠశాల ముందు ధర్నాకు దిగిన బీజేవైఎం నాయకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మతవాదులు చొరబడి గొడవలు సృష్టించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు .బీజేవైఎం తప్పుడు ఫిర్యాదుతో గిరిజన టీచర్ కు జిల్లా డీఈవో జారీచేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్,డీఈఓ లను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.దేశభక్తి ముసుగులో దళిత,గిరిజన,బహుజన లపై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని బీజేవైఎం నాయకులను హెచ్చరించారు. గిరిజన టీచర్ నరేందర్ నాయక్ పై జరిగిన దాడిని ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు.ఈ సమావేశంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్,జాతీయ జాతీయ మాల మానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మన్నె బిక్షపతి,ఉద్యోగుల సంఘం నాయకులు జెల్లా సుధాకర్ వివిధ సంఘాల నాయకులు సామల అశోక్,హన్మకొండ దయాసాగర్,దుబాసి సంజీవ్, శివ, రమేష్ నాయక్,యాదగిరి,కిరణ్ పాల్గొన్నారు.

# ఘనంగా వై.యస్.ఆర్ 76వ జయంతి వేడుకలు

### కేక్ కట్ చేసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్(బక్కి)



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి స్థానికులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ తో ఉచిత విద్య ఆరోగ్యశ్రీ తో వైద్యము నిరుపేద కుటుంబాలకు లభించింది అంటే అది కేవలం స్వర్గీయులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి వలనే అని అన్నారు వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి రాష్ట్రంలో అందించిన సేవలు ఆయన తీసుకువచ్చిన పథకాలు ఫీజు రియంబర్స్మెంట్ రుణమాఫీ వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్ పెంపు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యము (ఆరోగ్యశ్రీ)తో మారుమూల ప్రాంతాల నుండి పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలకు సకాలంలో 108 అంబులెన్స్ సేవలతో చేరవేయడం రైతులు ఆర్థిక ఇబ్బందులతో పెట్టుబడికి బ్యాంకులలో తీసుకున్న రుణాలను రుణమాఫీ పేరుతో రైతులకు భారం కాకుండా తీసుకున్న రుణాలను ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లించి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన మహనీయులు వైయస్ఆర్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు వారు ప్రవేశపెట్టిన పథకాలు రెండు రాష్ట్రాలుగా విడిపోయిన కూడా నేటి వరకు కొనసాగుతున్నాయని తెలిపారు ఆ పథకాలు కలకాలం గుర్తుండిపోతాయి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సంతాజి మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి గోడిశాల అర్జున్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు యువరాజ్ అంచనగిరి వెంకట్ అంబాల జగన్ గోడిశాల వినయ్ గౌడ్ ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ చిలుముల ప్రమోద్ గొల్లమందల చరణ్ అల్లకొండ బాలుస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీలం పేట కొత్తూరులో కమ్యూనిటీ ప్లాంటేషన్

### మొక్కలు నాటిన ఎమ్మెల్యే బండారు



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పదకము ద్వారా రైతుల భూములలో ఉద్యాన (పండ్ల ) తోటల పెంపకము, కమ్యూనిటీ ప్లాంటేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజు ఉద్యానవన మొక్కల పెంపకము కార్యక్రమము మంగళవారం మండలంలోని జీడిపల్లి పంచాయతీ నిరంపేట కొత్తూరులో నిర్వహించారు.అనకాపల్లి జిల్లా కలెక్టరు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల ఉపాధి హామీ సిబ్బంది మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తిచే నీలంపేట కొత్తూరులో మొక్కలు నాటించే కార్యక్రమాన్ని నిర్వహించారు.చీడికాడ మండలములో 45 మంది రైతుల భూములలో 57 ఎకరాలలో 3000 ఉద్యానవన మొక్కలు పెంపకము చేపడుతున్నామని,రైతుల భూములలో త్రవ్విన 175 పారం పాండ్స్ ( నీటి కుంటలు) గట్లపై 1750 మొక్కలు నాటడం జరిగిందన్నారు.రైతుల భూములలో 19 రకాల మొక్కలు (మామిడి, జీడి, కొబ్బరి నిమ్మ బత్తాయి, సపోటా, మునగ మొదలగు రైతులు కోరుకొన్న మొక్కలు ఉపాధి హామీ ద్వారా ఇవ్వబడునని. మొక్కలు పెంపకానికి అవసరమైన పనులు అనగా గోయ్యలు తీయుటకు, మొక్కలు కొనుగోళ్ళు కొరకు (మొక్కలు రేటు), ఎరువులు,మొక్కలు సంరక్షణ ఖర్చులు మొక్కలకు నీళ్ళు పోయుటకు మొదలగు పనులకు నాటిన పండ్ల మొక్కలకు రకాన్ని బట్టి ఒక ఎకరానికి 3 సం.ల లకు గాను సుమారు (70 వేల నుండి 1,50,000/- ) వరకు చెల్లించడము జరుగునని.రోజ్ మరియు జాస్మిన్ పూల తోటలు 25 సెంట్లు భూమిలో పెంచుకొన్నచొ 3సం. లకు 6 లక్షల 46 వేలు చెల్లించబడునని. ఒక ఎకరాలో తైవాన్ జామ పెంపకానికి రూ.5,60,000/- చెల్లించబడునని. 25 సెంట్ల భూమిలో మునగ పెంపకమునకు రూ.1,50000/- చెల్లించబడునని. ఏపీ ఓ గంగు నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంపీడీవో హేమ సుందరరావు, తాహసీల్దార్, శ్రీ బండారు శ్రీనివాసు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, యం.జి. యన్.ఆర్.ఇ.జి.యస్, మాడుగుల క్లస్టర్ ఎ. గంగు నాయుడు, చీడికాడ, ఈసీ సతీష్ అందరు క్షేత్రసహాయకులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. మాజీ ఎంపీపీలు పోతల రమణమ్మ, కె. కళావతి, టిడిపి మండల శాఖ అధ్యక్షులు చిన్నంనాయుడు, సర్పంచ్ నాయుకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి
లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఆశ కార్మికుల చట్టబద్ధమైన సౌకర్యాలు డిమాండ్ సాధన తో దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్లు ఈ మేరకు సమ్మె నోటీసును మంగళవారం ప్రభుత్వ వైద్యాధికారులకు వారు అందజేశారు. అనంతరం విలేకరులతో ఆశా కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి కొరచా వరలక్ష్మి, బి రామలక్ష్మి లు మాట్లాడుతూ కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె పోస్టర్ను మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు సంఘం విడుదల చేశారు. ఆశ లను కార్మికులుగా గుర్తించి, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గడిచిన 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవల్లో నేరుగా పాల్గొంటున్న ఆశ లకు ఉద్యోగ భద్రత, గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్ సాధనతో ఆశ కార్యకర్తలు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో ఆశా కార్యకర్తలు అందరూ కూడా పాల్గొని సమ్మెను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# ఫలసాయ పంటలతో ఆర్థికాభివృద్ధి



డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి
ఫలసాయ పంటల సాగుతో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని సర్పంచి వెంకటరావు అన్నారు. బల్లుగుడ గ్రామంలో ఎన్ఆర్ఆజీఎస్ ద్వారా పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామ గిరిజనుల సాగు భూముల్లో మొక్కలను నాటారు. పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఉప సర్పంచి జగ్గునాయుడు, పంచాయతీ కార్యదర్శి గౌతమి, టీఏ సతీష్కుమార్, ఫీల్డ్ అసిసెంట్లు శాంతకుమారి, దాలిమ్మ పాల్గొన్నారు.

# సమ్మెను జయప్రదం చేయాలి



డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ పోతురాజు శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు వివి జయ డుంబ్రిగూడ పీహెచ్ ఆశ వర్కర్లు సమావేశంలో పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాలు 26 వేల రూపాయలు పెంచాలని కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్సును వెంటనే రద్దు చేయాలని రేపు జరిగే సమ్మెను కార్మిక వర్గమంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉద్యమాలకు సన్నద్ధమవుతున్న డీఎస్సీ అభ్యర్థులు



పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్నటువంటి డీఎస్సీ అభ్యర్థులు ప్రస్తుతం తీసిన మెగా డీఎస్సీ ను ఉద్దేశించి తమకు కేటాయించిన పోస్టును పరిగణలో తీసుకుని రాబోయే అతి తక్కువ రోజుల్లో ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యమాలకు సన్నద్ధమవుతున్నమని డీఎస్సీ అభ్యర్థులు తెలిపారు.అతి త్వరలో ఉద్యమ తేదీని ప్రకటిస్తామన్నారు. ఈ ఉద్యమానికి జేఏసీ మద్దతు కూడా పూర్తిగా ఇస్తున్నారన్నారు.ప్రస్తుత మెగా 2025-డీఎస్సీ లోనే గిరిజన ప్రాంతంలో గిరిజన అభ్యార్థులతోనే భర్తీ చేయాలని,2025 మెగా డీఎస్సీలో ఏజెన్సీ పోస్టులను స్థానిక ఎస్టీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం చేయాలన్నారు.

# భగత్ సింగ్ కాలనిలో డ్రైనేజి కాలువ సమస్య తీరింది



మార్కాపురం జులై 8, నీలగిరివార్త : ప్రతినిధి
పట్టణంలోని 16 వ బ్లాక్ భగత్ సింగ్ కాలనీ లో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ కాలువ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉడా నిధుల నుండి 40 లక్షలు మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మంజూరు చేశారు. మంగళవారం ఉదయం వార్డులో మున్సిపల్ కమిషనర్ డి వి ఎస్ నారాయణరావు, కౌన్సిలర్ హర్షిత బాబీతో కలిసి పర్యటించారు. పది రోజులలో పనులను ప్రారంభిస్తామని కమిషనర్ తెలిపారు, గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, ఏ ఈ లు ఉమామహేశ్వరరావు, భూపాల్ రెడ్డి, సానిటరీ సెక్రెటరీ చెన్నకేశవులు, వార్డు ఇన్చార్జి చల్లగాల విద్యాసాగర్, శివ, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విధులకు డుమ్మా కొట్టినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు

### ఉపాధ్యాయులు కు షోకాజు నోటీసులు

### ఎంఈఓ 2 వివరణ పై విచారణ చేస్తాం.

### జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు

అనకాపల్లి, నీలగిరి వార్త ప్రతినిధి
జిల్లా లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎవరైనా మండల స్థాయి, జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా, సెలవులు పెట్టకుండా, అనాధికారికంగా పాఠశాల ల సమయం లో విధులకు డుమ్మా కొట్టినట్లు తెలిసిన, ఫిర్యాదు లు వచ్చిన వారి పై ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆ విషయం లో ఎటువంటి మినహాయింపు ఉండవని స్పష్టంగా జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు మీడియా తో మాట్లాడుతూ తెలిపారు. ఇటీవల చీడికాడ మండలం గుడివాడ, వాకాపల్లి, తదితర గ్రామాల్లో పాఠశాల వేళల్లో మండల విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా పాఠశాలలకు తలుపులు తాళాలు వేసి విధులు కు డుమ్మా కొట్టినట్లు పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి విధుల కు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులు కు షోకాజు నోటీసులు ఇచ్చినట్లు డిఈఓ తెలిపారు. ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సెలవు పెట్టాల న్న లేదా సమాచారాన్ని సంబంధిత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుకి తెలియజేయాలని హెచ్ఎం లేని పక్షమున మండల విద్యాశాఖ అధికారి కి, జడ్పీ స్కూల్ అయితే పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుకి ఆయన సెలవులో ఉన్నట్లయితే డిప్యూటీ డిఈఓకి సమాచారం ఇవ్వాలన్నారు. చీడికాడ మండలం లోని ఎంఈఓ 2 అనుమతులు తో విధులు కు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులు పై ఇచ్చిన వివరణ పై విచారణ చేస్తున్నామని, వారికి నోటీసులు ఇచ్చామని తప్పకుండా వారి పై తగిన



చర్యలు తీసుకుంటామని ఆ విషయం లో ఎలాంటి మోహమాటలాకు తావులేదని చెప్పారు. స్థానికంగా గ్రామంలో ఏదైనా పండగలు జరిగిన ప్పుడు విద్యాశాఖ అధికారి కి సమాచారం ఇచ్చి వారి అనుమతులు తో సెలవు ప్రకటించవచ్చునన్నారు. అంతే కానీ స్కూల్ కమిటీ చైర్మన్ లకు, గ్రామ నాయకులు ఆదేశాలు తో పాఠశాలులకు సెలవులు ప్రకటించే అధికారం లేదని అలా వారి ఆదేశాలు తో ఎవరైనా అలా చేసినట్లు తెలిసిన, ఫిర్యాదు లు వచ్చిన తగిన చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణ అసెంబ్లీని సందర్శించిన మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యేల బృందం మంగళవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ని సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ పిఏసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నర్సింహా చార్యులు స్వాగతం పలికారు. తెలంగాణ శాసనసభ ,శాసన మండలి మందిరాలను చూపించి అన్ని విషయాలను వివరించారు. తదనంతరం శాసన సభ సమావేశం మందిరంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సమావేశంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విధి విధానాలు కాగ్ నివేదికలపై జరుపుతున్న చర్చల వివరాలు సమీక్షించుకున్నారు. అలాగే, అసెంబ్లీ సమావేశాల తీరుతెన్నుల గురించి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్రం లో జరుగుతున్న ప్రజా పథకాలు, జరుగుతున్న అభివృద్ధి గురించి పరస్పరం %ూాజ% చైర్మన్ గాంధీ వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, ప్రత్యేక రాష్ట్రం ఉద్దేశ్యాలను, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఔన్నత్యం గురించి మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందానికి సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ చార్లెస్ పిన్గ్రోప్, ఎమ్మెల్యేలు లహ్మాన్ రింబుల్, రూపా . మార్క్ తదితరులు పాల్గొన్నారు.

## "గ్రామ అభివృద్ధికి యువతే మార్గదర్శకులు": యువ నాయకులు కాతోజు వినోద్ కుమార్



నీలగిరివార్త /జులై 8/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలి. కానీ ఈ మార్పు మాటల్లో కాదు %–% కార్యాచరణలో ఉండాలి. ఈ మార్పును ముందుండి నడిపించగలవారు ఎవరు? యువతే. శక్తి, విజ్ఞానం, కొత్త ఆలోచనలు ఉన్న యువత రాజకీయాల్లోకి వస్తే గ్రామాల సమస్యలకు సుస్థిరమైన పరిష్కారాలు సిద్ధమవుతాయి. ఈ విషయానికి జీవంత ఉదాహరణగా నిలుస్తారు కాతోజు వినోద్ కుమార్ . బి అన్నారం గ్రామానికి చెందిన ఆయన, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పదవిలో లేకపోయినా, నిస్వార్థంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. విద్యార్థులకు పాఠశాల అవసరాల కల్పన, సేవ కార్యక్రమాలు, యువతకు మార్గదర్శనం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజల మనసులు గెల్చుకున్నారు. అలాంటి వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తే పాలన పారదర్శకంగా, ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించేలా ఉంటుంది. కాతోజు వినోద్ కుమార్ చర్యలు చూపిస్తున్నాయి ు నాయకుడు కావడానికి పదవి అవసరం లేదు, సేవ చేసే మనసుంటే చాలు. ఇలాంటి యువత రాజకీయాల్లోకి రావాలి. వారు రాజకీయ వ్యవస్థను శుద్ధి చేయగలరు. గ్రామానికి అవసరమైన మార్పును తేవగలరు. యువత రాజకీయాల్లోకి వస్తే గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, రవాణా, వ్యవసాయం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. వినోద్ కుమార్ సేవ చేస్తున్న మార్గం రేపటి నాయకత్వానికి దారినిస్తుంది. యువత రాజకీయాల్లోకి రావడం అనేది ఎంపిక కాదు ు అవసరం.లి

## ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రతి సేవకు వసూలు చేసే రేట్లను కనిపించే విదంగా ఉంచాలి



మార్కాపురం, జులై 8,నీలగిరివార్త, ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున,

ప్రకాశం జిల్లాలోని రిజిస్టర్ అయిన అన్ని ప్రవేట్ ఆసుపత్రులు, క్లినిక్స్ డయాగ్నోస్టిస్ సెంటర్స్, ల్యాబ్ నిరవహించు మేనేజిమెంట్ వారికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసినారు. ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం 2002 రూల్ నెంబర్ 09 ప్రకారం ప్రతి ప్రవేట్ ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నోస్టిస్ సెంటర్స్,, ల్యాబ్ నందు ఆ సంస్థ వారు అందించే ప్రతి రకమయిన సేవకు వసూలు చేసే రేట్ల వివరములను స్థానిక భాష లో మరియు ఆంగ్ల భాషలలో రోగుల ప్రయోజనముకొరకు రిసెప్షన్ కౌంటర్ నందు కనిపించే విధముగా రేట్లు వివరములు ప్రదర్శించవలెను కనీస సేవల జాబితాను అనుబంధ %×××% లో ప్రవేట్ ఆసుపత్రులు క్లినిక్స్ డయాగ్నోస్టిస్ సెంటర్స్ మరియు ల్యాబ్ యొక్క మెయిల్ ఐడిలకు పంపడం జరిగినది కావున మేనేజిమెంట్ వారు వెంటనే వసూలు చేసే రేట్ల వివరములను 15.07.2025 లోగ ఈ క్రింది తెలియపరిచిన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం మెయిల్ ఐడి %సవఎశీ–జూతీఝఝయిఎఎస్త్రమఝఅశ్రీ.ఎశీఎ% నకు విధిగా పంపవలసినదిగా కోరడమైనది అట్లు వివరములను 2025 జులై 15 లోగ పంపని వారిపై ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం– 2002 రూల్ నెంబర్ 09 ప్రకారం తగు చర్యలు తీసుకొనబడును అని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికిం., జిల్లా రిజిస్ట్రేషన్ అధారిటీ. జిల్లా ప్రవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం శాఖలు ప్రకటన ద్వారా తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

**కాంగ్రెస్ ప్రభుత్వం తోటే పేదల కల నెరవేరుతుంది**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి అన్నారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రేపల్లి వార్డు నెం 5 లో బక్క వాణి, ఫెరోజ్ బేగం, కుర్వ విజయ లక్ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేశారు. కాళీ ప్రదేశంలో ఇల్లు కట్టుకోడానికి మార్కింగ్ వేసిన తర్వత బక్క యాదగిరి మాట్లాడుతూ, గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో అందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరి చేస్తామని మాట తప్పిన బి ఆర్ ఎస్ కి పేద ప్రజలు కాల్చి వాత పెట్టి గద్దె దించారనీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇంట్లో మంజూరు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్న దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అండదండలతో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి సూచనలతో అన్ని విధాలా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

## వివాహిత హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐ.పి.ఎస్.**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా, ధారూర్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 16/2012, సెక్షన్లు 498 (ఎ), 302 కింద నమోదైన కేసులో నిందితుడు పిచ్చకుంట్ల చంద్రయ్యకు వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఈరోజు జీవిత ఖైదుతో పాటు రూ. 7,000/– (జరిమానా చెల్లించని పక్షంలో, అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని) జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపిఎస్ వెల్లడించారు. అట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

అవుసుపల్లి గ్రామస్తురాలైన పిచ్చకుంట్ల నాగమణి చెల్లెలు అయిన కవితకు అవుసుపల్లి (అదే గ్రామం)కి చెందిన పిచ్చకుంట్ల చంద్రయ్యతో 2008 సంవత్సరంలో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కవిత తల్లిదండ్రులు రూ. 1,00,000/– నగదు, 3 తులాల బంగారం, ఇతర వస్తువులను కట్నంగా ఇచ్చారు. వివాహం జరిగిన మొదటి రెండు సంవత్సరాలు కవిత కాపురం సజావుగా సాగింది. అయితే, ఆ తర్వాత కవిత భర్త పిచ్చకుంట్ల చంద్రయ్య తాగుడుకు బానిసై కవితను మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. అంతేకాకుండా, కవిత తల్లిదండ్రుల వద్ద నుండి అదనంగా రూ. 50,000/– కట్నం తీసుకురావాలని వేధించేవాడు.

తేదీ 03–03–2012న రాత్రి 7:30 గంటలకు కవిత భర్త కంపెనీలో కూలి పని ముగించుకొని ఇంటికి వచ్చి, "రూ. 50,000/– అదనపు కట్నం ఎందుకు మీ తల్లిదండ్రుల వద్ద నుండి తేలేదని" కవితను తిడుతూ కర్రతో కొట్టాడు. ఈ వేధింపులను భరించలేక కవిత ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. మంటల బాధను భరించలేక ఇంట్లో నుండి బయటికి పరుగులు తీయగా, పక్కనే ఉన్న పి. అంజలమ్మ, లక్ష్మయ్యలు మంటలను ఆర్పినట్లు ఫిర్యాదు రావడంతో అప్పటి ఎస్ఐ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

అనంతరం మృతురాలు కవిత (మృతురాలు) కాలిన గాయాలతో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఇట్టి కేసులో దర్యాప్తు అధికారులు తమ దర్యాప్తు అనంతరం నిందితుడు పైన 498 (ఎ), 302 ఐపిసి సెక్షన్ ల ప్రకారం కేసును మార్చడం జరిగింది. రెండవ దర్యాప్తు అధికారిని అప్పటి వికారాబాద్ డిఎస్పి శ్రీమతి కె. చౌడేశ్వరి దర్యాప్తు పూర్తి చేసి జిల్లా జడ్జ్ నందు చార్జ్ షీట్ సమర్పించగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీ డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి , వాదోపవాదనలు విన్న తర్వాత నిందితునికి ఈ రోజు శిక్ష విధించడం జరిగింది.

ఈ కేసులో నిందితుడి (పిచ్చకుంట్ల చంద్రయ్య) కి శిక్ష పడే విధంగా కృషి చేసిన మొదటి దర్యాప్తు అధికారి (ఐ.ఓ): (అప్పటి ఎస్ఐ) ఎం. రమేష్,రెండవ దర్యాప్తు అధికారి (ఐ.ఓ) కె. చౌడేశ్వరి, అప్పటి వికారాబాద్ ,డిఎస్పి, (ప్రస్తుతం: ఎస్.పి., కర్నూల్ విజిలెన్స్ డిపార్ట్మెంట్, ఆంధ్రప్రదేశ్), ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పి.పి.): పి. సుధాకర్ రెడ్డి, ప్రస్తుత సి.ఐ.పి., ధారూర్ సర్కిల్ , బ్రీఫింగ్ ఆఫీసర్: సి.హెచ్. రఘురామ్, ప్రస్తుత ధారూర్ ఎస్ఐ శ్రీమతి బి. అనిత, సి.డి.ఓ.( , కోర్ట్ కానిస్టేబుల్) జె. శంకర్, లైసన్ ఆఫీసర్: బి. వీరన్న (ఎస్.ఐ.) అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరిగిందని, మహిళలపై జరిగే హింస పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐ.పి.ఎస్. స్పష్టం చేశారు.

## ఘనంగా వై ఎస్.రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి



బోటిక్ ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ పలల్స్ మెన్స్ బోటిక్ షాప్ ప్రోప్రైటర్ కుశాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కీ.శే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం.

శేరిలింగంపల్లి గాంధీనగర్ ఎన్ ఎన్ రెడ్డి బోటిక్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుని నాయకులు ప్రసంగించడం జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసినసేవలను కొనియాడుతూ స్మరించుకుంటూ ప్రజలందరికీ అన్నదమ్ముల వలె అక్క చెల్లెలు వలె ఆదరించిన రాజశేఖర్ రెడ్డిని జ్ఞప్తికి తెచ్చుకున్నారు. పేదరిక నిర్మూలనకు అనేక విధాల ప్రణాళికలు తయారుచేసి సేవలు చేయడం జరిగింది అని కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న రాజశేఖర్ రెడ్డి అందరినీ కలుపుకొని పోవడమే కాకుండా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం అందరికీ తెలిసిన విషయమే. ఈ కార్యక్రమానికి అభిమానులు పెద్దలు , కార్యకర్తలు పాల్గొనడం సంతోషం అని భేరి రామ చంద్ర పేర్కొనడం జరిగింది. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ నేతాజీ నగర్ కాలనీరెడ్డి బోటిక్ ఎన్ ఎన్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు హాజరై దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారికి సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాయుడు. ,మౌలానా, కెనరసింహ యాదవ్ , బాలరాజ్ సాగర్, భరత్ , శ్రీనివాస్, అశోక్, కిరణ్, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు.

## గాదె తిరుపతిని అభినందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నియమితులైన గాదె తిరుపతిని మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ రావు అభినందించారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో గాదె తిరుపతి ఎమ్మెల్యే మదన్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గాయత్రిని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పేషెటి లక్ష్మీనారాయణ జక్కుల సంతోష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను బోనాలకు ఆహ్వానించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాఠకుల వినోద్ గౌడ్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

హైదరబాద్ లోని తన స్వగృహంలోఎల్లారెడ్డి డైనమిక్ లీడర్ మదనన్న ను 13వ తారీఖు రోజున జరిగే బోనాల పడుగకు హాజరు కావాలని కోరుతూ ఇన్విటేషన్ కార్డ్ ఇవ్వడం జరిగింది. అందుకు అన్నగారు సానుకూలంగా స్పందిస్తూ తప్పక వస్తానని మాట ఇవ్వడం జరిగింది.

## శాత్రాజుపల్లి నుంచి స్తంభంపెల్లి వెళ్లే రోడ్డు మరమ్మతు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం వినతి



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజుపల్లి నుంచి స్తంభంపెల్లి వెళ్లే దారి వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి ప్రయాణికులకు, రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి విన్నపించుకున్న గ్రామ ప్రజలు ఇరు గ్రామాల మధ్య ప్రజలకు అవసరాల నిమిత్తం ప్రతిరోజు ప్రయాణిస్తుంటారు రోడ్డు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సమస్యలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లిన శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుడిసె మనోజ్ కుమార్ రోడ్డుకు సంబంధించిన వివరాలను తెలుసుకొని త్వరలోనే పనులు చేపడతామని సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ధన్యవాదాలు తెలిపిన శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమసంఘం అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్ గుడిసె పురుషోత్తం గుడిసె పవన్ కుమార్ బండ మహేందర్ గుడిసె ప్రభాకర్ గుడిసె మనోజ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల నివాసాల జోలికి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం**

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య**

**శేరిలింగంపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు ఎంసిపిఐ(యు)ధర్నా**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామంటూ పేదల ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. తేదీ 08–07–2025 నాడు శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటలను అమలు చేస్తామని ఒక్క ఉచిత బస్సు తప్ప మిగతా ఐదు గ్యారెంటీల ఊసులేదని వాటి గురించి ప్రజలు ప్రశ్నిస్తారని ముందుగానే ఏడవ గ్యారెంటీ పేరుతో అమలు చేస్తామని ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని వికాలాంగులకు 6000 రూపాయలు, వితంతులకు వృద్ధులకు 4000 రూపాయల పింఛన్ ఇస్తామని ప్రతి మహిళకు 2500 రూపాయలు నెలసరి జమ చేస్తామని అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయల ఇస్తామని మోసం చేసిందన్నారు. పొట్ట చేత పట్టుకొని అనేక సంవత్సరాల క్రితం హైదరాబాదు మహా నగరానికి విచ్చేసిన ప్రజానీకానికి ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో అనేక బస్తీలు నిర్మాణం చేస్తే ఆ బస్తీలలో ఉంటున్న ఇండ్లను పడగొట్టి జి ప్లస్ టు ఇందిరమ్మ ఇండ్లు క ట్టిస్తామంటూ రెవెన్యూ, హౌసింగ్ కార్పొరేషన్, జిహెచ్ఎంసి అధికారులు ప్రజల మీద ఒత్తిడి తేవడం సవాబు కాదన్నారు. ఇండ్లు నిర్మించుకొని ఏళ్ల తరబడి ఉంటున్న వారికి పట్టాలి ఇచ్చి చట్టబద్ధత చేయడం వదిలేసి ఉన్న ఇల్లు తీసి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామంటూ మోసపూరిత మాటలు చెప్పడం ప్రజల్ని మభ్యపెట్టడం అని ఆరోపించారు. దశాబ్దాలుగా నివాసాలు ఉంటున్న పేదల ఇండ్లకు హాని కలిగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అనంతరం ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్లు అందరి కట్టిస్తామని మోసం చేసిందని ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మరోసారి మోసం చేస్తుందని ప్రభుత్వాల స్వభావం ఒకటేనని అది ప్రజలను మోసం చేసి కార్పొరేట్ పెట్టుబడిదారులకు కొమ్ము కాయడమే అని ప్రజలు గ్రహించాలని తెలిపినారు. తదనంతరం ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ... మియాపూర్ సర్వేనెంబర్ 28లో ఓంకార్ నగర్ నడిగడ్డ తాండ సుభాష్ చంద్రబోస్ నగర్ లలో సిఆర్పిఎఫ్ సిబ్బంది తోటి ప్రజలకు హాని ఉందని ఆరోపించారు. మియాపూర్ పరిధిలోని ముజాఫర్ అహమ్మద్ నగర్,స్టాలిన్ నగర్,టేకు నరసింహనగర్,పోగుల ఆగయ్య నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్, నడిగడ్డ తాండ,ఓంకార్ నగర్ తదితర కాలనీలా పేదల నివాసాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టాలి ఇచ్చి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల ఇళ్ళ జోలికి వస్తే



భవిష్యత్తు లో పోరాటాలే ప్రభుత్వానికి కనబడతాయని తెలియజేశారు.

ధర్నా అనంతరం స్థానిక శేరిలింగంపల్లి తహసీల్దార్ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంసిపిఐ(యు) నాయకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య,తాండ్ర కళావతి,వి తుకారాం నాయక్, కర్ర దానయ్య, గ్రేటర్ హైదరాబాద్ సభ్యులు బి విమల, మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు జి లలిత, వి అనిత, డి నర్సింహా, బి అరుణ, ఇషాక్, ఏఐఎఫ్ డివై హైదరాబాద్ కమిటీ నాయకులు దేపూరి శ్రీనివాసులు, విద్యార్థి సంఘం నాయకులు యం శ్రీకాంత్ పార్టీ సభ్యులు యం రాములు, చైతన్య, ఈశ్వరమ్మ, ఇందిరా,వెంకటేశ్వరరావు.. అబ్దుల్లా, ఖాదర్ వల్లి, జంగయ్య, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు

**చెక్కును అందజేసిన 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాచిమంచి చంద్రశేఖర్**



నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 10వ,వార్డులో నివాసం ఉంటున్న పేద కుటుంబిని కోడి ఉమ ఇటీవల కిడ్నీ సమస్యతో అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం పట్టణంలోని ప్రముఖ వైద్యశాలలో వైద్యం చేయించుకోవడం జరిగింది.వైద్యం కొరకు శక్తికి మించి ఖర్చు కావడంతో హుజూర్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు, తెలంగాణా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 27,500 రూపాయలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో మంజూరు చేయగా అట్టి చెక్ ను మంగళవారం 10వ,వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాచిమంచి చంద్రశేఖర్ చేతులమీదుగా పదో వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోడి ఉమ కు అందజేశారు.తనకు సహకారం అందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించిన,చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ 10వ,వార్డు ఇన్చార్జి బాచిమంచి చంద్రశేఖర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కోడి ఉమ. ఈ కార్యక్రమంలో 10వ,వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాచిమంచి వెంకటేశ్వర్లు(కొండయ్య), పులిచింతల సత్యనారాయణ రెడ్డి,కోడి ఉమ,కోడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ కరపత్రాలు విడుదల

**రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో నిర్వర్తించాలి: ఆ మ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి కుతుబుద్దీన్**



నీలగిరివార్త / జులై 8 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

నల్గొండ ఆమ్ ఆద్మీ పార్టీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు, 10 తారీకు రోజున చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది... పిలుపులో భాగంగా నేడు నల్గొండ జిల్లా పార్టీ కమిటీ సభ్యులచే ,పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేయడం జరిగింది.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి, నేటికీ విద్యపై సరైన మార్గదర్శకత్వం లేకపోవడం, విద్య హక్కు చట్టాన్ని అమలు చేయడంలో, గత ప్రభుత్వం, మరియు ప్రస్తుత ప్రభుత్వం విఫల మైందని చెప్పేసి, ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని లేనిపక్షంలో అన్ని జిల్లా కార్యాలయాలు ముట్టడి ,అదే విధంగా సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్సారీ జిల్లా నాయకులు యం.డి. కుతుబొద్దిన్, అద్దంకి రవీందర్ , మహ్మద్ యూసుఫ్ , అంకిత్,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ నాయకులు బీహార్ రౌడీఇజాన్ని తెలంగాణలో ఇంప్లిమెంట్ చేస్తున్నారు

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు తెచ్చే విధంగా కృషి చేస్తే , బిఆర్ఎస్ నాయకులు మాత్రం తెలంగాణ రాష్ట్ర ఇమేజ్ ను దెబ్బ తీసే విధంగా కుట్రలు చేస్తున్నారని టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకొని ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, యువతకు 60 వేల ఉద్యోగాలు, పేదలకు సన్న బియ్యం, రైతు బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా కింద తొమ్మిది రోజులలో 9000 వేల కోట్లు జమ చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు జైలుకు పోవడానికి సిద్ధంగా ఉండండి, ఎందుకంటే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్ పడి నార ని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులవి టీవీలలో ఐదు నిమిషాలు కూడా వార్తలు రానిచ్చేవారు కాదని అన్నారు. ఇటీవల కాలంలో కేటీఆర్ భాష అనైతికంగా ప్రజలు జీర్ణించుకునే విధంగా లేకుండా ఉన్నదని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని లూటి చేసి ఫామ్ హౌస్ లు నిర్మించుకున్న చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని అన్నారు. మీడియా మీద దాడి చేస్తే టీ న్యూస్ కార్యాలయం పై దాడి చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణకు ఒక బ్రాండ్ ఇమేజ్ ఉన్నది దాన్ని దెబ్బతీయాలని చూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, పిసిసి అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, ముదిరెడ్డి రమణారెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, కుంచం అంజయ్య , వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, పాల్గొన్నారు.

## లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదనమోహన్ జన్మదిన వేడుకలు

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నర్ జన్మదిన వేడుకలు**

**విద్యార్థినీ విద్యార్థులకు పెన్సిళ్లు పెన్నులు కంబాక్స్ లు పంపిణీ**



దేవరకొండ నీలగిరి వార్త

దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు .



డిస్టిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్ జన్మదిన పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఎంపీపీఎస్ వడ్డెర వాడ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పెన్సిల్ పెన్నులు కంబాక్సులు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య, జెర్సీ వనం శ్రీనివాస్, ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ,ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, డాక్టర్ పి.జె సామ్సన్, శిరం దాసు కృష్ణయ్య, గాజుల రాజేష్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్, పగిడిమర్రి శ్రీనివాసులు, తిప్పర్తి రుక్మారెడ్డి, కాశీనాథ్, ఇంచార్జి హెచ్ఎం జి.విక్టోరియా రాణి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రమేష్ ఈశ్వరయ్య పూజావతి, బాలయ్య, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## యువగళం సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

**టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్**

నీలగిరి వార్త, హుజూర్ నగర్

ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 17న,గురువారం హుజూర్ నగర్ నియోజకవర్గంలో యువగళం సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్లో ఎన్టీఆర్ విగ్రహం ముందు యువగళం సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడూ గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామంలో ఉదయం 9.45 యాత్ర ప్రారంభమవుతుందని, కీత వారిగూడెం, రాయిని గూడెం,గోపాలపురం,హుజూర్ నగర్ అడ్డరోడ్డు సెంటర్,పాత బస్టాండ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు యాత్ర కొనసాగుతుందని,అనంతరం ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓకి అందించి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా కృషి చేయుటకు కోరడం జరుగుతుందని తెలిపారు. ఈ యువగళం సైకిల్ యాత్రను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు ప్రారంభిస్తారని, అతిథులుగా జాతీయ క్రమశిక్షణా కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,నల్లగొండ పార్ల



మెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు.యాత్ర జయప్రద కొరకు హుజూర్ నగర్ నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ అభిమానులు,సానుభూతిపరులు, నందమూరి నారా వంశ వీరాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్,టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, మాజీ ఎంపీపీ ఆళ్ల భాగ్యమ్మ చౌదరి,మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్. మస్తాన్,హుజూర్ నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆవులపాటి శ్రీనివాస్,ఆళ్ల కోటయ్య చౌదరి, గూడెపు రాములు, ఆంజనేయులు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు అధ్యక్షతన నివాళులు**



నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో మంగళవారం మహానేత వైఎస్సార్ చిత్రపటానికి హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించి ప్రజలకు వైఎస్సార్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమ యుగానికి తీసుకెళ్లిన మహానేత, అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన నాయకుడు, రైతు బంధువుగా ,ప్రజల ఆశయ నాయకుడిగా చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోతాయని,ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో ప్రజాపాలన సాగిస్తుందనని,రాజశేఖర్ రెడ్డి అవిశ్రాంత ప్రజా సేవకుడు,ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనమని, పాదయాత్ర



చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా ప్రభుత్వం నడవాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విద్య,వైద్యం,ఆరోగ్యశ్రీ,రైతు ఋణమాఫీ, 108,వంటి అనేక గొప్ప అద్భుత పథకాలు పెట్టి,ప్రజల గుండెల్లో దైవ స్థానం సంపాదించుకున్నారని తన్నీరు మల్లిఖార్జున్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కోడి ఉపేందర్ యాదవ్,కోల్లపూడి యోహాన్, లచ్చిమల్ల నాగేశ్వరరావు,అజిత్ పాషా,ముషం సత్యనారాయణ, సమ్మెట సుబ్బరాజు, మేళ్లచెరువు ముక్కంటి,పాశం రామరాజు, గంజి శివ,గొట్టేముక్కల రాములు, తేజావత్ రాజా నాయక్,ఐల వెంకన్న గౌడ్, తేజావత్ సైదుల్ నాయక్, తేజావత్ రవి నాయక్,చిట్యాల అమర్నాథ్ రెడ్డి, జక్కుల వీరయ్య,దేవరం అనిత రెడ్డి,కంకణాల పుల్లయ్య, కొత్తూరు క్రాంతి,షేక్.అనీఫ్, పోతుల జ్ఞానయ్య,కస్తాల దిల్, కస్తాల సైదులు,రెడపుంగు రాము,కస్తాల రవీందర్,పాశం కోటమ్మ, బొడ్డు గోవిందరావు,రజాక్ బాబా,జక్కుల సుజాత, తోట ఎల్లయ్య,సోము శ్రీనివాసరెడ్డి,శీలం సైదులు,ఆటో రాము, పెయింటర్ రాము,చినగాని వినయ్, హనుమంతు, కీలుకాని వినయ్,మన్సూర్ అలి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని తెలుగుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న లిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం తెలుగుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్. ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి,గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు పేదల ఇంటి కలను నిర్లక్ష్యం చేసినప్పటికీ, ప్రజల ఆకాంక్షలను గుర్తించి, మంగళవారం మా ప్రజా ప్రభుత్వం ఆ కలను సాకారం చేస్తోంది అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోటి పది లక్షల కుటుంబాలలో 93 లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందించగలగడం మాకు గర్వకారణం. ఇందిరమ్మ ఇళ్ల కోసం కేవలం మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ఓ రికార్డు.ఘప్రతి పేద కుటుంబానికి ఇంటి కల నెరవేర్చేలా మొదటి దశలోనే నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం అని అన్నారు. పేద కుటుంబానికి రేషన్ బియ్యం, రూ.500 గ్యాస్, ఉచిత విద్యుత్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇలా అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం అని అన్నారు.ఇవన్నీ రాష్ట్రంలో సమాజసమానత కోసం మేము తీసుకుంటున్న చర్యలు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అవసరాలే ప్రభుత్వ విధానాలుగా మారుతున్నాయి. ఒక మనసున్న ప్రభుత్వం ఎలా ఉండాలో మా ప్రభుత్వం స్పష్టంగా చాటి చూపుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిపార్థి రుక్మా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, %ూూజం% చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపిడిఓ డానియల్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య ,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎర్ర కృష్ణ జాంబో, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం శాఖకే వన్నెతెచ్చిన పటేల్ రమేష్ రెడ్డి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పటేల్ రమేష్ రెడ్డి సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి చేశారని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గట్టు శ్రీనివాస్ గుప్త తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గల పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా సంవత్సరం కాలం పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి పటేల్ రమేష్ రెడ్డికి తినిపించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో పటేల్ రమేష్ రెడ్డి కార్పొరేషన్ పదవి చేపట్టి తెలంగాణను టూరిజం హబ్ గా మారుస్తున్నారని కొనియాడారు. పురాతనమైన ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి తో పాటు సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్‌కు కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్.ఊర రామమూర్తి యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రమణా రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్ మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాసు గౌడ్,వల్దాసు దేవేందర్, యాట ఉపేందర్,పిల్లల రమేష్ నాయుడు ,కుంచం అంజయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యక్షులు గుండాల వెంకట్ యాదవ్ జన్మదిన వేడుకలు




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ బిఆర్ఎస్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు మరియు ఆర్కే సేవా ఫౌండేషన్ సభ్యులు అయినా గుండాల వెంకట్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వారికీ సన్మానం చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపి వారు పార్టీ కి మరియు ఫౌండేషన్ కు చేస్తున్న సేవలను కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని సన్మానం చేసిన ఆర్కె ఫౌండేషన్ అధ్యక్షులు రామకృష్ణ కు జెకెఏ కరాటే కోచ్ మరియు ఫౌండేషన్ ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ చిత్తనూరు శ్రీను, ఎండీ అన్వార్,మాకబుల్, కబడ్డీ కోచ్ చరణ్, కొండ ప్రేమ్ కుమార్, టీ ప్రతాప్, సురేష్, డాన్స్ మాస్టర్ జగన్, కరాటే విద్యార్థులు,కబడ్డీ పప్లేయర్స్, డాన్సర్స్ మరియు తనకు మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పీఎం కిసాన్ 5 వేలకు పెంచాలి

**పాట్లవత్ పి తండ మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ డిమాండ్**



దేవరకొండ నీలగిరి వార్త

పిఎం కిషన్ గతంలో 2018 నుండి 2020 వరకు వచ్చిన రైతులకు పట్టదారునికి 2000 రూపాయలు అందించేవారని కానీ పీఎం కిసాన్ ఇప్పటివరకు ఎంతోమంది రైతులు పట్టాలు చేయించుకోవడం జరుగుతుంది . పౌతి పట్టాలు రావడం వలన ఎంతోమంది రైతులు ఇబ్బంది గురి కావడం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అయితే రైతు భరోసా ప్రతి సంవత్సరం రెండు సార్లు ఏ విధంగా రైతు భరోసా కల్పిస్తుందో అదే విధంగా కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ అదేవిధంగా 5000 రూపాయలు వర్తించెల రైతులకు వెసులుబాటు కల్పించాలని మరియు అదే విధంగా ప్రతి రైతు 5000 వేల రూపాయలు పిఎం కిసాన్ కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని ఎందుకంటే గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎకరానికి 5000 రూపాయలు చొప్పున రైతులకు ఇవ్వడం జరిగినది కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎకరానికి 6000 వేల రూపాయలు రైతు భరోసా పంపిణీ చేస్తున్నదో అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రైతులపై పక్షపాత విధించకుండా ప్రతి రైతుకి 5000 రూపాయలు ఇవ్వాలని ప్రతి సంవత్సరం పిఎం కిసాన్ రైతులకు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు అదే విధంగా ఇవ్వాలని మంగళవారం పాతావత్ పి, తండా మాజీ సర్పంచ్వాంకుడవత్ రాజ్ కుమార్ పాతలవత్ తండా పి, గ్రామ సర్పంచ్ మాజీ డిమాండ్ చేశారు. కావున రైతులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరి హామీ పరిశీలించండి

**మంత్రి పొంగులేటిని కలిసిన మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల్**

నీలగిరి వార్త పాలకవీడు

పాలకవీడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ విషయంలో ఇచ్చిన హామీని పరిశీలించాలని పాలక వీడు మాజీ జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ మంగళవారం రెవెన్యూ హౌసింగ్ మరియు ఐఅండ్ పిఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అభ్యర్థించారు. మార్చి 15, 2024 న హుజూర్ నగర్ నియోజకవర్గం లోని పాలకవీడు మండలం బెట్టే తండా లిఫ్ట్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు బెట్టే తండా గ్రామానికి 200 మరియు పాలకవీడు మండలానికి 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తానని ఇచ్చిన హామీని పరిశీలించి వెనుకబడిన మరియు గిరిజన ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మంత్రి ఉత్తమ్ సిఫారసు చేసిన లేఖను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేసినట్లు తెలిపారు. స్పందించిన మంత్రి పొంగులేటి త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ తెలిపారు.

# 10 న కేబినెట్లో రిజర్వేషన్లకు చట్టబద్ధంగా ఎన్నికల నిర్వహణకు నిర్ణయాలు తీసుకోండి

**10న మంత్రివర్గ సమావేశంలో చట్టబద్ధంగా రిజర్వేషన్ల అమలుకై నిర్ణయం కేంద్రాన్ని ఒప్పించగలరు.**

**పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా**



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం లో నరేందర్ మాట్లాడుతూ జూలై 10 న జరుగనున్న కేబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికలు జరుపుటకు కేబినెట్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో చట్టబద్ధంగా శాస్త్రీయంగా ఎన్నికలను జరుపుటకు నిర్ణయాలను గైకొనాలని కోర్టు 30 రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఇచ్చిన తీర్పు మేరకు ఆధార బాదరగా ఆశాస్త్రీయంగా నిర్ణయాలను గైకొనవద్దని ప్రభుత్వాన్ని కోరారు%అ%స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లతో చట్టబద్ధంగా శాస్త్రీయంగా జరుపుటకు ప్రభుత్వానికి అధికారం ఉంటే కేబినెట్లో తీర్మానం చేయండని అధికారం లేనిచో కోర్టును గడువు కోరి కేంద్రాన్ని ఒప్పించి స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లతో చట్టబద్ధంగా శాస్త్రీయంగా జరుపాలంటే పార్లమెంట్ ఆమోదం పొందాలని, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చుతేనే చట్టబద్ధత వస్తుందని న్యాయనిపుణులు తెలియ జేస్తున్న దృష్ట్యా న్యాయ పరమైన చిక్కులు రాకుండా ప్రభుత్వం చాల లోతుగా ఆలోచించి అనుభవజ్ఞుల మేధావుల అనుభవాలను చూచనలను పరిగణలోనికి తీసుకోవాలని 1995 లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లకు బీసీ రిజర్వేషన్ల విషయంలో కోర్టు తీర్పు మేరకు ఆరు నెలలు అధికారాలు ఇవ్వకుండ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చాల జాగ్రత్తలు వహించాలని నరేందర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పండ్ల తోటల పెంపకం తిరిగి రైతులకు ఆర్థిక లాభం

**జనసేన నేత గంగులయ్య**

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ, కొత్తూరు గ్రామంలో కండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్, విశిష్ట అతిథిదులుగా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు. గంగులయ్య, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి , జి.సిసి.డైరెక్టర్ బొర్రా. నాగరాజు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్ ఆర్ జి ఏస్ పీడీ, ఏ.పిడి , వివిధ శాఖల సిబ్బంది, కొత్తూరు గ్రామ ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. ఏస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ముప్పై వేళ ఎకరాలు వివిధ రకాల మొక్కలను సరఫరా చేయడం మనం చాలా గర్వించదగ్గ విషయం అని తెలిపారు.దేశంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారాన్నారు. సుస్థిర జీవన విధానాలు ప్రకృతిమాత రక్షణ కోసం మనకున్న నిబద్ధతలో భాగంగా మంగళవారం మొక్కను నాటి నీరు పోసామని తెలిపారు.అలాగే జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!వంపూరు



గంగులయ్య మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పవన్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తు తరాలు భూమిపై మనుగడ సాగించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్లాంట్ సాప్లింగ్స్ సంరక్షించాలన్నారు.గిరిజన ప్రాంతంలో గంజాయి ని నిర్మూలించాలనే లక్ష్యంతో రైతులకు అండగా ఉండేందుకు ఇటువంటి మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వానికి గిరిజన ప్రాంత ప్రజలు గుండెల్లో పెట్టుకోవాలని తెలిపారు. అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ప్రకృతిలో అతివృష్టి, అనావృష్టిలాంటి అనార్థాలు లాంటివిసంబవిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో గ్రామంలో ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షించాలిని



కోరారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సామాజిక చైతన్యాన్ని కలిగించేదని, ఇందులో బాగసొమ్యులమై పర్యావరణ పరిరక్షణలో మన వంతు బాధ్యత నిర్వహిద్దామన్నారు. పాడేరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. ప్రజలు ఇంటింటా మొక్కలు నాటలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు నందోలి. మురళీ కృష్ణ, జనసేన పార్టీ ఐటీ ఇంచార్జ్ సాలెబు. అశోక్, ఐటీ టీమ్ కో – ఆర్డినేటర్ సీ. హెచ్. అనిల్ కుమార్, పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి.నగేష్,మండలనాయకులుమజ్జి.సత్యనారాయణ,మణికంత , కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతల కనుసన్నల్లో బెల్టుషాపులు నిర్వహణ : జై స్వరాజ్ పార్టీ

**ఊరూరా బెల్ట్ దుకాణం ఏంది చంద్రబాబు**

**ఏ.పి.లో ఇది కదా బెల్టు కుంభకోణం**

**అనధికారికంగా ఊరూరా బెల్ట్ షాపుల వేలం**

**పాటలేంటి : జై స్వరాజ్ పార్టీ**

**ఇదేనా మద్యపాన నిషేధం అంటే చంద్రబాబు**

**మత్తులో జోగుతున్న పల్లెలు..**

**జై స్వరాజ్ పార్టీ ఏ.పి.రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళీకృష్ణ..**

బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు) : నీలగిరి వార్త

ప్రభుత్వ మద్యం దుకాణాలు పోయి.. ప్రైవేటు వైన్ షాపులు వచ్చేశాయి.కావాల్సిన బ్రాండ్లు కొనుక్కోవచ్చు.తాగొచ్చు.అయితే ఎక్కడో ఉన్న వైన్స్‌కు వెళ్లి కొనుక్కునేందుకు ఇబ్బంది పడకుండా అందుబాటులో కూడా మద్యం దొరికే సౌలభ్యం ఎన్డీఏ కూటమి సర్కార్ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ ప్రతి జిల్లాలోని ప్రతీ పల్లెలోనూ,పట్టణాల పరిధిలోని కాలనీల్లోనూ బెల్ట్ దుకాణాలు మూడు పూలు..ఆరు కాయలు వలె.. యదే చ్ఛగా అక్రమ మార్గంలో నాటి జగన్ ప్రభుత్వాన్ని తలదన్నేలా.. చంద్రబాబు సర్కార్ ఊరూరా బెల్ట్ షాపుల ఏర్పాటుతో నేడు ఏపీలో ఏడాదికాలంగా కొనసాగుతున్న మద్యం బెల్ట్ కుం భకోణం పై




మంగళవారం నాడు విజయవాడలోని జై స్వరాజ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ " వారణాసి మురళీకృష్ణ " తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మద్యం ప్రియులకు ఇంటి నుంచి బయటకు వచ్చి సమీపంలోని బడ్డీ కొట్టుకు వెళ్తే మందు దొరుకుతుండటంతో మందుబాబులు ఖుషీఖుషీగా ఉంటే..వారి కుటుంబాలలో మాత్రం ఆర్థిక ప్రగతి లేక నిస్సహాయ స్థితి ఏర్పడుతుందని..ఇందుకు ప్రధాన కారణం.. 'ఎన్డీఏ కూటమి సర్కార్ ' కు పరిపాలనలో విధి విధానాల అమలులో " చిత్తశుద్ధి " లోపించడమే అంటూ ఆయన ఎద్దేవా చేశారు.అంతేకాకుండా ఏపీలో బెల్ట్ షాపుల నిర్వహణ దొంగల ముఠాకు నిత్యం ఆదాయం అధికంగా ఉంటుండడంతో బెల్ట్ షాపుల నిర్వహణకు పలువురు పోటీపడుతున్నారు.ఇదే అవకాశంగా గ్రామాల్లోని అధికార పార్టీ నాయకులు బెల్ట్‌షాపుల నిర్వహణకు ముందుకొస్తున్నారు.అధికారులు కూడా తూతూ మంత్రంగా దాడులు,కేసులతో సరిపెడుతున్నారు.బెల్ట్ షాపుల నియంత్రణ పై అధికారులు దృష్టి పెట్టడంలేదు.దీంతో ప్రతి గ్రామం,కాలనీల్లో ఎనీటైం మద్యం అందుబాటులో ఉంటుంది.పల్లెలో బెల్టు షాపుల నిర్వహణ కోసం చిన్న గ్రామమైతే రూ.50,000,పెద్ద గ్రామానికి రూ.లక్ష డిపాజిట్ చేసేలా మద్యం లైసెన్సు షాపుల యజమానులు రేటు ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది.ప్రకాశంజిల్లా ఎర్రగొండపాలెం మండల పరిధిలో బోయలపల్లి,గురిజేపల్లి, అమానిగుడిపాడు,వీరభద్రపురం, మొగుళ్లపల్లి,మురారిపల్లి వంటి గ్రామాలలో బెల్టు షాపుల నిర్వహణకు పోటీ అధికంగా ఉండడంతో గ్రామ వేలంపాట పంచాయితీతో నడుస్తున్నట్లు సమాచారం.మార్కాపురం నియోజకవర్గ పరిధిలో ప్రతి బెల్టుషాపుల నిర్వహణకు దాదాపు రూ.3 లక్షలు ధర నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఇందుకు సంబంధించి గ్రామాలలో ఇంతకుముందే ఈ బెల్టుషాపులు నిర్వహించిన వారికే ప్రస్తుతం కూడా ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం.బెల్టు షాపులు ఎక్కడ జోరుగా నడుస్తున్నాయోనని తెలుసుకుని వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు మద్యం వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు. పల్నాడులో మద్యం దుకాణాల నిర్వాహకులు ప్రతి బాటిల్ పై రూ.50/–అదనంగా వసూలు చేసుకుని బెల్ట్‌షాపులకు నేరుగా ఆటోల ద్వారా మద్యం సరఫరా చేస్తున్నారు.ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న " బెల్టు కుంభకోణం " పై రానున్న రోజుల్లో రాష్ట్ర మహిళలే వారి 'ఓటు అనే ఆయుధం' తో చంద్రబాబు సర్కార్ కు " చరమగీతం " పాడుతారంటూ ఆయన హితవు పలికారు.

# పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారి జయంతి వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భారీ సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రొండి రాజు వైస్ కమిటీ అధ్యక్షులు కనికరపు రాకేష్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు బింగి మహేష్ మాజీ కౌన్సిలర్లు అజయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దర్జాగా 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్న సరుగుడు తోట కబ్జా

**తైపురంలో ప్రభుత్వ బంజరు భూమిని ఆక్రమించిన రాంబిల్లి వ్యక్తి**

**తోట నరుకుతున్న సమయంలో రెవెన్యూ అధికారులు అడ్డుబాటు**

**ఇది ప్రభుత్వ భూమి -ఎవరైనా పెత్తనం చేస్తే కఠిన చర్యలు**

**మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్**

బుచ్చయ్యపేట నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలోని తైపురంలో ప్రభుత్వ బంజరి భూములపై అక్రమ కబ్జాలు పెరిగిపోతున్నాయి. సర్వే నంబర్ 168లో ఉన్న సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని గత కొన్ని సంవత్సరాలుగా రాంబిల్లికి చెందిన వ్యక్తి బడా బాబుల అండదండలతో ఆక్రమించుకుని తన ఆధీనంలో ఉంచుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రామస్తులు పలుమార్లు ఆ భూమిపై తమ హక్కులను చాటుతూ అధికారులు వద్దకు వెళ్లినా ఎటువంటి స్పందన లేకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. ఆక్రమించిన వ్యక్తి తరచూ "ఈ భూమి మా పూర్వీకుల కాలం నుంచి మా ఆధీనంలో ఉంది" అంటూ మొండికేసి మాట్లాడుతుండడంతో గ్రామస్తులు నిస్సహాయంగా మౌనంగా ఉండిపోయారు.

**విక్రయానికి పెట్టిన ప్రభుత్వ భూమి**

తాజాగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న రాజు, అదే భూమిలో ఉన్న సరుగుడు తోటను పెద్దపడిన గ్రామానికి చెందిన వియ్యపు రమణ, గోవింద అనే వ్యక్తులకు అమ్మినట్లు తెలిసింది. కొనుగోలు చేసిన వారు మంగళవారం తోటను నరకడానికి ప్రయత్నించగా గ్రామస్తులు తక్షణం మీడియా



ప్రతినిధులకు సమాచారం అందించారు. దీంతో పాత్రికేయులు సమస్యను రెవెన్యూ అధికారులకు దృష్టికి తీసుకువెళ్లారు.

**తక్షణమే స్పందించిన రెవెన్యూ అధికారులు**

విషయం తెలిసిన వెంటనే గ్రామ విఆర్ఓ, ఆర్ఐ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని నరుకుతున్న వారిని అడ్డుకుని తోటను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. "ఇది ప్రభుత్వ భూమి, ఎవరికీ వ్యక్తిగత హక్కు లేదు. ఎవరైనా బలవంతంగా పెత్తనం ఎలా ఇస్తే కఠిన చర్యలు తప్పవు," అంటూ మండల ఆర్ఐ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు.ఈ సందరసందర్భంగా తైపురం గ్రామస్తులు మాట్లాడుతూ, "ఈ భూమి మా ఊరికి చెందింది. గుట్టలు గుట్టలుగా భూములు బడా బాబుల చేతుల్లోకి వెళ్తున్నాయి. అధికారులు గమనించి, నిజమైన పేద వారిని గుర్తించి భూములు అప్పగించాలని. భూమిని మాకు ఇప్పించమని కోరారు.

**రెవెన్యూ శాఖపై ప్రశంసలు**

ఈ సంఘటనలో రెవెన్యూ అధికారులు వేగంగా స్పందించిన తీరు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి రాజకీయం లేకుండా, ప్రజల సంక్షేమం కోసమే తక్షణ స్పందన కనబర్చినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అక్రమార్కులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు.

# భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి పై దాడిని ఖండించిన వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన పురుషోత్తపట్నం గ్రామంలోని దేవస్థాన భూములను పరిరక్షించేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి రమాదేవి పై దాడిని ఖండిస్తూ ఆలయ ఉద్యోగుల యూనియన్ తరఫున తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులపై ఇలా దాడులు జరగడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని,ఆలయ భూములను పరిరక్షించేందుకు కృషి చేస్తున్న అధికారులకు ఇదొక నిరుత్సాహకర పరిణామని ఇటువంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వేములవాడ దేవస్థానం యూనియన్ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలాగే ఆలయ భూములను పరిరక్షించేందుకు కార్యాచరణలో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీ కూరగాయల శ్రీనివాస్ ఏఈఓలు పర్యవేక్షకులు అర్చకులు ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది వేద పండితులు మరియు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్రహారం అంజన్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ప్రతి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తాం**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయం %ఊ% శ్రీ రాజ రాజేశ్వరస్వామి, దేవస్థానం అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆవరణలో మార్బుల్ ఫ్లోరింగ్ పనులు రూ.34.50 లక్షల సెంట్రల్ ఫండ్ మంజూరు చేసి మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై శంకుస్థాపన నిర్వహించారు అనంతరం శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# టీవీ9 రిపోర్టర్ గార్లాసు ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందజేత

**జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటా**

**పిల్లల పై చదువులకు, ప్రసాద్ తల్లిదండ్రుల వైద్యానికి భరోసా**

**రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన టీవీ9 రిపోర్టర్ గార్లాసు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న విప్ మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని, విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా 20 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పిల్లల పై చదువులకు అండగా ఉంటానని తెలిపారు. వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు





చేస్తానని హామీ ఇచ్చారు. ప్రసాద్ తల్లిదండ్రుల ఆరోగ్య చికిత్సకు ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# కామారెడ్డిలో దొంగల బీభత్సం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి మండలంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి జీపీ పరిధిలోని గురురాఘవేంద్ర కాలనీలో నివాసముండే ప్రభుత్వ ఉద్యోగి దేవ రాజు ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లారు. తిరిగి సోమవారం ఇంటికి వచ్చి చూడగా ఇళ్లంతా గందరగోళంగా ఉండి బీరువా తెరిచి ఉన్నట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. బీరువాలో 16 తులాల బంగారు నగలు, రూ.60వేలు చోరీకి గురైనట్లుగా గుర్తించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.సీసీ ఫుటేజీలో ముగ్గురు దుండగులు ఇంటి వద్ద రెక్కీ నిర్వహించి పక్కాగా చోరీకి పాల్పడ్డట్లుగా తెలుస్తోంది. కాగా.. గురు రాఘవేంద్ర కాలనీతో పాటు హౌసింగ్ బోర్డ్, జీఆర్ కాలనీ తదితర కాలనీల్లో దొంగలు సంచరిస్తున్న సీసీ ఫుటేజీ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో పట్టణంలోని పలు కాలనీవాసులు భయాందోళనకు చెందుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# కామారెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వాల్యా.. జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా వెంకటేశ్వర్ నియామకం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ వాల్యా, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా వెంకటేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు హెల్త్ సెక్రెటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గాంధీ మెడికల్ కళాశాలలో ఆర్థోపెడిక్ ప్రొఫెసర్‌గా వాల్యా పనిచేశారు. అలాగే మహేశ్వరం మెడికల్ కళాశాలలో జనరల్ సర్జరీ ప్రొఫెసర్‌గా వెంకటేశ్వర్లు కొనసాగారు. ప్రస్తుతం ఈ ఇద్దరికి పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరిరువురు మెడికల్, జీజీహెచ్‌లో పూర్తిస్థాయిలో మంగళవారం మధ్యాహ్నం 3:10 ని. బాధ్యతలు నిర్వర్తించగలరు. కామారెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇప్పటివరకు ప్రొఫెసర్ శివప్రసాద్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఫరీదా బేగం ఇన్‌ఛార్జీలుగా కొనసాగారు. అయితే ఆరోగ్యశ్రీ నిధుల విషయంలో జీజీహెచ్ సూపరింటెండెంట్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల హెల్త్ డైరెక్టర్ జిల్లా ఆస్పత్రి తనిఖీ సమయంలోనూ ఆమె ముఖం చాటేశారన్న ఆరోపణలున్నాయి. ఇది జరిగిన కొద్దిరోజులకే ఆమె స్థానంలో కొత్తగా పూర్తిస్థాయిలో సూపరింటెండెంట్ రావడం గమనార్హం.

# ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం చంద్రశేఖర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం చంద్రశేఖర్ ను నియమించడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.
ఈ నియామక పత్రాన్ని ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త లు హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న వైశ్యులను ఏకం చేయడం కోసం ఐవిఎఫ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, కామారెడ్డి జిల్లాలో ఐవిఎఫ్ ను బలోపేతం చేసి, పేద ఆర్యవైశ్యులకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, కోశాధికారి కొడిప్యాక నారాయణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కట్ట రవికుమార్, మేడ్చల్ అధ్యక్షులు సంబు పాండయ్య లు పాల్గొనడం జరిగింది.




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జులై 8

మోడీ తీసుకొచ్చిన కార్మిక నాలుగు లేబర్ కోడ్ లను మరియు మోటార్ రంగముపై ఆధారపడి జీవిస్తున్న వేలాదిమంది కార్మికులను రోడ్ల పాలు చేసే మోటార్ యాక్టివ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఆటో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య, ఆటో జేఏసీ నాయకులు పాల్వంచ కృష్ణ, జిల్లా ఉపేందర్, సత్తార్, మోహన్ రావు, కోరారు, ఈరోజు (మంగళవారం) రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సమ్మె జయప్రదం కోసం ఆటో జేఏసీ సమావేశం కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. దీనిలో జి రామయ్య, పాల్వంచ కృష్ణ, మోహన్ రావు, సత్తార్, జిల్లా ఉపేందర్, మాట్లాడుతూ మోటార్ వాహన చట్టాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేయటం వలన ఆటో మోటార్ కార్మికులకు శాపంగా మారబోతుందని దాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జులై 9 వ తారీఖు నాడు జరిగే సమ్మెకు ఖమ్మం జిల్లాలో నగరంలో ఉన్న ఆటోలు సంపూర్ణ బంద్ ప్రకటించారు. కావున ప్రయాణికులు మరియు ఆటో కార్మికులు గమనించవలసిందిగా వారి విజ్ఞప్తి చేశారు. నాలుగు లేబర్ కోడ్ లవలన కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి తీసుకపోవటానికి నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దాన్ని వెంటనే రద్దు చేయాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల నియంత్రించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రైవేటీకరణను, ఆపాలని, పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు, కనీస మద్దతు ధర నిర్ధారించాలని, చట్టపరమైన హామీ ఇవ్వాలని, ఈ డిమాండ్ల సాధన కోసం జులై 9న జరిగే సమ్మెకు ఆటో కార్మికులు సమయత్వం కావాలని వారు పిలుపునిచ్చారు నేడే పెవిలియన్ గ్రౌండ్ నుండి భారీ ప్రదర్శన లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నగర కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, ఆటో జేఏసీ నాయకులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, ఎస్ వెంకటేశ్వర్లు, మైసా ఆంజనేయులు, వేణు, సలీం, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# శెట్టి అన్నపూర్ణకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ నివాళులు

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జులై 8



చింతకాని మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిననాయకులు శెట్టి మోహన్ రావు సతీమణి శెట్టి అన్నపూర్ణ గారు అనారోగ్యాతో చికిత్స పొందుతూ సోమవారం హైదరా బాద్‌లో కన్నుమూశారు. ఆమె భౌతిక కాయాన్ని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తాతా మధుసూదన్ గారు జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు గారు సందర్శించి నివాళ్లు అర్పించారు. అన్నపూర్ణఅమ్మ కు కన్నీటి నివార్లు అర్పించిన వారిలో లీగల్ సెల్ నాయకులు మాజీ యూత్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి శేషగిరి, మండల అధ్యక్షుడు నాయకులు పెంట్యాల పుల్లయ్య నాయకులు కురుగుంట్ల రవీంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, గ్రామ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ పిన్నెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఇందిరానగర్ కాలనీ కామారెడ్డి పాఠశాలను ఆకస్మిక సందర్శించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులతో వారు చదువుతున్న విధానం అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కలిపిస్తున్న మౌళిక వసతులు, అందిస్తున్న విద్య, ఎండిఎం పై విద్యార్థులతో చర్చించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులందరికీ ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలని మధ్యాహ్న భోజనం ఏజెన్సీని ఆదేశించడం జరిగింది. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా పాఠశాలలో విద్యార్థులందరికీ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకి ఏకరూప దుస్తులలో వచ్చే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయు లను ఆదేశించడం జరిగింది. పాఠశాలలో ప్రతి విద్యార్థి ఏక్ పెడ్ మా కె నామ్ అనే కార్యక్రమం కింద ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటాలని ఆ చెట్టును సంరక్షించే బాధ్యత ఆ విద్యార్థి తీసుకోవాలని ఆ చెట్టుకు ప్రతిరోజు నీళ్లు పోసి దాని రక్షణ బాధ్యత ఆ విద్యార్థి పూర్తిగా తీసుకోవాలని సూచించడం జరిగింది. సెలవులో వెళ్లే ఉపాధ్యాయులు ముందస్తుగా ప్రధానోపాధ్యాయులు అనుమతి తీసుకోవాలని సూచించడం జరిగింది. విద్యార్థులందరికీ రెండవ జత యూనిఫామ్ పంపిణీని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా , మండల విద్యాధికారి అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

ఇందిరామహిళా శక్తిలో భాగంగా కామారెడ్డి మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం మంగళవారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరైనారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తిలో భాగంగా ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళ సంఘం నందు సభ్యత్వం తీసుకోవాలి తీసుకునేలా సిబ్బంది చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్యాడి కొనుగోలు కేంద్రాలు ఈసారి బాగా చేశారు. ఇక ముందు కొనుగోలు కేంద్రాలు పెరుగుతాయి ఇంకా బాగా పనిచేయాలని తెలియజేశారు. ముఖ్యంగా బ్యాంకు లింకేజీ టార్గెట్ ను 100% పూర్తి చేయాలని సూచించారు మరియు డ్రోన్ ఏర్పాటు చేసుకొని వ్యవసాయ సంబంధ ఎరువులు మరియు పురుగు మందులు పిచికారు చేసుకోవాలని తెలియజేశారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణం మండల సమాఖ్య వారు పర్యవేక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు



కలెక్టర్ చందర్, డిఆర్డిఓ సురేందర్, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, డిపిఎం ఫైనాన్స్ రాజయ్య, ఎంపీడీవో ఎఫ్సిబా, మండల సమాఖ్య ఏపీఎం మోహిజ్, సీసీలు విశ్వనాథం, అంజాగౌడ్, స్వరూప, సంజీవులు, వివోఏలు మండల సమాఖ్య పాలకవర్గం అధ్యక్షులు గోదావరి, కార్యదర్శి సరస్వతి, కోశాధికారి పూజా, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్లో సందర్శన యాత్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

ఏఐఎస్ఎఫ్. అఖిల భారత విద్యార్థి సమైక్య కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డిలో సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని. జిల్లా హాస్టల్లో సందర్శన యాత్ర ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా బీసీఏ. ఎస్సీ. ఎస్టి బాలుర హాస్టలను సందర్శించి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు అనేక ఇబ్బందులతో గురవుతున్నారు. ఇప్పటివరకు సంక్షేమ హాస్టల్లో నాణ్యతలేని ఆహారం మరియు సరైనటువంటి మరుగుదొడ్లు బాత్రూంలు లేక విద్యార్థులు లేక ఇబ్బందులు గురవుతున్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచిన నాణ్యత లేని ఆహారం వలన విద్యార్థులకు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇప్పటివరకు డాక్టర్ మరియు టెన్త్ క్లాస్ పిల్లలకు ట్యూషన్ పెరిగిన ధరలు అనుగుణంగా సభ్యుల బిల్లు ఇవ్వాలని తాగడానికి మంచి నీళ్లు సౌకర్యం కల్పించాలని వర్షాకాలం సిద్ధం వల్ల పిల్లలకు వైరల్ ఫీవర్ జ్వరం రావడం




జరుగుతుంది. కావున అధికారులు ఇప్పటికైనా స్పందించి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ శివప్రసాద్, ఎల్.సంపత్, సుమన్ హరీష్ అభి లడ్డు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. హాస్టల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





ఖమ్మంనీలగిరి వార్తా బ్యూరో పెనుబల్లి, జూలై -08:

విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెటరీ రూమ్, కిచెన్, పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విన్నారు. విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంది, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత క్రీడలు వ్యాయామం కొరకు సమయం కేటాయించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రాధాన్యతను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**పేరుకే విద్యా కమిషన్ ల ఏర్పాటు**

**ప్రభుత్వ విద్య విధ్వంసానికే ప్రభుత్వ కీలక నిర్ణయాలు ఉంటున్నాయి.**

**పిడి ఎస్ యు.ఖమ్మం జిల్లా నిర్మాణ జనరల్ బాడీ లో వక్తలు**

**పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జూలై 8

సామాజిక,ఆర్థిక, అసమానతలు కలిగిన నేటి సమాజంలో విద్యా ప్రాధాన్యతను గుర్తించకుండా విద్యారంగాన్ని సంక్షోభం లోకి నెట్టి పేరుకే విద్యా కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. ఖమ్మం పట్టణం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం పి డి యస్ యూ ఖమ్మం జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు బిగిపిడికిలి జెండాను లక్ష్మణ్ ఆవిష్కరించారు. అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాప తీర్మానాన్ని వెంకటేశ్ ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా హాజరై వారు పాల్గొని మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురైందని తెలంగాణ సమాజం రేవంత్ రెడ్డిని గెలిపిస్తే నేడు కేసీఆర్ బాటలోని రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్నాడని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్సు గెలిపిస్తే ప్రజాపాలన వస్తుందంటూ ఊదరగొట్టి విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రణాళికలో రాసుకున్న కాంగ్రెస్ నేడు నిస్సిగ్గుగా ఏడు శాతానికి మించి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యాలయానికి కేటాయించిన బడ్జెట్ ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే సగానికి తక్కువ నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలు అస్తవ్యస్తంగా ఉండి అసౌకర్యాల నడుమ నడుస్తుంటే మరోపక్క స్కిల్ యూనివర్సిటీలు తెస్తామని అంటూ 26 వేల పాఠశాలలు మూసివేతకు గురవుతుంటే నియోజకవర్గాలలో న్యూ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపిస్తామని అంటే విద్యారంగం విధ్వంసానికి



పాల్పడనేమేనని వారన్నారు. ఉన్న పాఠశాలలో సౌకర్యాలు కల్పించకుండా కొత్త వాటిని తీసుకురావడం అంటే విద్యను పెట్టుబడిదారులకు అప్పగించడమేనని వారన్నారు.
ఈ కార్యక్రమం లో పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ ప్రసంగించారు. అనంతరం పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి శశి,జిల్లా నాయకులు కార్తీక్, యశ్వంత్, సందీప్, సాధిక్, సురేష్, పుదీల పృథ్వి, నాసిర్, అశోక్ ,శ్రీను, పేర్ల వెంకటేష్, ప్రసాద్, పాషా, ప్రాణవ్, ,స్టాలిన్, నరేందర్, అనూష, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# ఈ.వి.ఎం. గోదాం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

సాధారణ తనిఖీలో భాగంగా ఈ.వి.ఎం. గోదాం ను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మంగళవారం ఈ.వి.ఎం. గోదామును సందర్శించి సిసి కెమెరా ను మరియు ఇతర భద్రత అంశాలను పాటిశీలించి సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం రోజున ఇవిఎం గోదాంను తనిఖీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అనిల్ నాయబ్ తహసీల్దార్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం హన్మకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ముఖ్యమంత్రి సహాయం నిధి చెక్కులను లబ్ధిదారులకు 28లక్షల 16వేయిల 600 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని కొండా మురళి అన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చినకా ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇవ్వడం జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు.

# నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి బృందం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం తెలంగాణ రైతు సంఘం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ను సందర్శించింది ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కమిటీ మెంబర్ మల్లేశం కార్యదర్శి అపర్ణ , సూపర్వైజర్ శ్రీకాంత్ లు, ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్రావు గారిని శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికినారు. అనంతరం చైర్మన్ ఆధ్వర్యంలో రైతు ప్రతినిధి బృందం పసుపు యార్డును సందర్శించి రైతులతో మాట్లాడి వారి పంటలకు ఈనామ్ ద్వారా లభిస్తున్న ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ నామ్ ద్వారా రైతులకు లాభమా నష్టమా అనేది కూడా తెలుసుకున్నప్పుడు ఈనాము వల్ల వ్యాపారులు సిండికేట్ కాకుండా పోయి మాకు పంట నాణ్యతను బట్టి ధరలు లభిస్తున్నాయని మేము భావిస్తున్నామని రైతులు చెప్పినారు. ఈనామ్ పూర్తిస్థాయిలో ప్రభుత్వం చెప్పింది చెప్పినట్టుగా అమలు జరిగితే అడ్తి వ్యవస్థ కను మరుగయ్యే ప్రమాదం ఉన్నదనిమరియు ఆన్లైన్‌లో పంట కొను గోలు చేసిన వ్యాపారులు సకాలంలో చెల్లింపులు చేయలేని పరిస్థితు లు ఏర్పడినప్పుడు అడ్తి దారులకు ఆర్థిక ప్రమాదం ఉంటుందని గమ నిస్తున్న కొందరు అడ్తి దారులు ఈ నామ్‌కు వ్యతిరేకంగా కొందరు రైతులతోనే ప్రచారం గావిస్తూ రైతాంగాన్ని తప్పు తోవ పట్టిస్తున్నారని చందర్రావు మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి దేశం నలుమూలల నుండి వ్యాపా రులు ఆన్లైన్లో రైతుల పంటల కొనుగోలుకు బిడ్డింగ్ వేసే విధంగా ఆన్లైన్ తూకం, ఆన్లైన్ తక్ పట్టి, ఆన్లైన్లోనే రైతుల బ్యాంకు ఖాతా లకు చెల్లింపు వేసే విధంగా తగు చర్యలు తీసుకుని మార్కెట్ దోపిడీ నుండి రైతులను కాపాడాలని చందర్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్ది సూరి, చంద్రశేఖర్, రంగస్వామి, శేఖర్, మాడిశెట్టి అరుణ్ కుమార్, మాలోతు రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత బ్యాంకు మేనేజర్ బోదులరావు మృతి

**నేడు నేలకొండపల్లిలో అంత్యక్రియలు**



**నేలకొండపల్లి, నీలగిరి వార్త, జూలై 8:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) విశ్రాంత బ్యాంకు మేనేజర్ కొదుమూరి బోదులరావు(62) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. కోదాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆరోగ్యం క్షీణచిందని అక్కడి వైద్యులు హైదరాబాద్కు తీసుకెళ్ళమని చెప్పారు. అతని సతీమణి కవిత హుటాహుటిన మధ్యాహ్నం హైదరాబాద్ తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామానికి చెందిన బోదులరావు అతి నిరుపేద కుటుంబం నుండి చదువుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్కు ఉద్యోగం సంపాదించాడు. ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి, రాజేశ్వరపురం, జూలూరుపాడు, భద్రాచలం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలలోని తదితర పలు ప్రాంతాల్లో పనిచేస్తూ పదోన్నతిపై బ్యాంకు మేనేజర్ గా హైదరాబాద్ కు బదిలీ అయి అక్కడ సేవలు అందించాడు. ఇటీవలనే ఆయన పదవీ విరమణ పొంది విశ్రాంతి దశలో ఉన్నాడు. ఈ క్రమంలో అతను క్యాన్సర్ వ్యాధికి గురయ్యాడు. క్యాన్సర్ తో బాధపడుతూ ప్రాథమిక దశలో దానిని గుర్తించడం వలన ఆ వ్యాధి నుండి ఉపశమనం పొందాడు. దానికి తోడు కిడ్నీ వ్యాధితో కొంతకాలం నుండి బాధపడుతున్నాడు. కోదాడ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలోనే అతను మృతి చెందాడు. ఉద్యోగం చేసిన ప్రతిచోట ఆయన బ్యాంకు ఖాతాదారుల మన్ననలు పొందారు. బోదులరావుకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన అంత్యక్రియలను బుధవారం నేలకొండపల్లి స్వగృహంలో చేయనున్నట్లు అతని బంధువులు తెలిపారు. ఆయన మృతి పట్ల పలువురు బ్యాంకు ఉద్యోగులు పలు రాజకీయ పక్షాల నాయకులు సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శిక్షణ సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణ పొంది మహిళలు, ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ తెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో నాబార్డ్ వరంగల్ వారి సహకారంతో గ్రామాల మహిళలకు వారం రోజులుపాటు నిర్వహించే కృత్రిమ ఆభరణాలు తయారు చేయడంలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకొని, తమ స్వంతంగా ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి ఇది ఒక మంచి మార్గమని అన్నారు. ఆభరణాల నమూనాలను ఎలా రూపొందించాలో మరియు వివిధ పదార్థాలను ఉపయోగించి ఆభరణాలను ఎలా తయారు చేయాలో కూడా నేర్పిస్తారని అన్నారు. శిక్షణ పొందిన వారికి, తమ ఉత్పత్తులను ఎలా విక్రయించాలో కూడా సూచనలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈవో రామిరెడ్డి, ఎల్డీఎం రాజు, డీఈవో జ్ఞానేశ్వర్ జర్నలిస్టు బరిగెల శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని 118 ప్రభుత్వ విద్యా సంస్థల్లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ

**విద్యార్థుల్లో మానసిక దృక్పథాన్ని పెంపొందించడానికి స్ఫూర్తి కార్యక్రమం.**

**ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన కల్పన.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు గత విద్యా సంవత్సరం నుండి స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న అంశాల ఆధారంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదచే ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమం రూపొందించడం జరిగింది. స్ఫూర్తి కార్యక్రమాల్లో భాగంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులలో జీవిత నైపుణ్యాలు, విద్యతో పాటు ఈ వారం స్ఫూర్తి కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆర్థిక అక్షరాస్య పై విద్యార్థుల్లో కల్పించేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 118 ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాస్థాయి మండల ప్రత్యేక అధికారుల, సంబంధిత విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో అనుభవం కలిగిన విశ్రాంత అధ్యాపకులు, బ్యాంక్ అధికారులు, జర్నలిస్టులు స్ఫూర్తి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థుల్లో ఎదురయ్యే సమస్యలు, పోటీ తత్వం, ఓత్తిడిలో సమయం స్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంచుకోవడంతో పాటు విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పై డబ్బులు ఎలా నిర్వహించాలో, బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వహణ, బడ్జెట్ ఎలా వేయాలో, పొదుపు ఎలా చేయాలి, అప్పులు ఎలా తీర్చాలి, తెలివైన పెట్టుబడులు ఎలా పెట్టాలి, ఆర్థికంగా సురక్షితంగా ఉండటానికి ఆర్థిక అక్షరాసత్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మంగళవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమాల్లో దుగ్గొండి మండలం నాచినపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొనగా, శంభునిపేట తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రాయపర్తి లోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, 13 మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలో పూర్తి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు హార్థిక అక్షరాస్యతతో పాటు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేను డబ్బును తెలివిగా ఉపయోగిస్తానని, క్రమం తప్పకుండా పొదుపు చేస్తానని ఆర్థిక మోసాల నుండి నన్ను నేను రక్షించుకుంటానని, బాధ్యతాయుతమైన తెలివైన పౌరుడిగా ఎదగడానికి నాకు సహాయపడే అలవాట్లను నేను పెంచుకుంటానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి జడ్పీ సీఈఓ రామిరెడ్డి జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ దాసరావు లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, బరిగెల శివ, మండల ప్రత్యేక అధికారులు, ప్రాధానోపాధ్యాయులు, విశ్రాంత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జూలై 8**
లిబీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వీ.శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, కోతి కిశోర్ గౌడ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్రా ఆనంద్, జేడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులతో కలిసి తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి బహిరంగ సభలో, ఎన్నికల ప్రచారంలో, మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, ఆ రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల నాయకులు ఐకమత్యంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 69% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టం చేయించుకోవడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. అదే మాదిరిగా తెలంగాణలో కూడా రిజర్వేషన్స్ అమలునకు బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలకులు, నాయకత్వంపై మరింత వత్తిడి పెంచుతూనే ఉంటామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి లోకసభలో 100 మంది సభ్యులు ఉన్నారని, ఇండియా కూటమి ఏంపీలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని తీవ్రతరం చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గ నిర్దేశనంలో సంపూర్ణ మద్దతునిస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు. కాంగ్రెస్ బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం తీవ్ర విచారకరమన్నారు. మున్నూరు కాపు, యాదవ, ముస్లిం, లంబాడీ, కురుమ, చాకలి కులాల వారికి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ పాలకులను గట్టిగా నిలదీయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జనాభా దమాషా ప్రకారం చూస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 12 మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండే అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, బూటకపు హామీలు, కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చాక, వాటిని నెరవేర్చలేక "డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పాలకులపై మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం కూడా మరింత ఐక్యతతో పోరాడుదామన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా కూడా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం బాధాకరమని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

## నగరంలోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించండి

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పరిశీలనలు.**

**పారిశుధ్య సిబ్బంది హాజరు పట్టి తనిఖీ చేసిన మేయర్.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
వర్షాకాలం నేపథ్యంలో నగరం లోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం హన్మకొండలోని ఎస్ బి హెచ్ కాలనీ ప్రశాంత్ నగర్ వడ్డేపల్లి చెరువు కట్ట సమీపంలోని డ్రైన్ లలో పూడిక తీత ప్రక్రియ తోపాటు వరంగల్ మైసయ్య నగర్ శివ నగర్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో మేయర్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన చేసి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా హనుమకొండ లోని ఎస్ బి హెచ్ కాలనీ ప్రశాంత్ నగర్ ప్రాంతాలలో డీసిల్టేషన్ ప్రక్రియను పరిశీలించి శానిటేషన్ అధికారులకు తగు సూచనలు చేస్తూ మరో మారు డిసిల్టేషన్ పూర్తి చేసి జాలీలు మెష్ లు పూర్తి స్థాయి లో ఏర్పాటు చేయాలని వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో గల రోడ్ పక్కన గల డ్రైన్ లను క్లీన్ చేస్తూ తెలంగాణ జంక్షన్ నుండి ఫాతిమా జంక్షన్ వరకు నీరు నిలువ కుండ కచ్చా కాలువ తీయాలని శానిటేషన్ అధికారులకు సూచించిన మేయర్ ఇంజనీరింగ్ అధికారులు ఇట్టి నిర్మాణానికి కావాల్సిన అంచనాలను తయారు చేయాలని డి ఈ ను ఆదేశించారు. అనంతరం వరంగల్ ప్రాంతంలోని 35 వ డివిజన్ పరిధిలో గల మైసయ్య నగర్ ప్రాంతం లో సందర్శించి అగర్థల కట్ట వద్ద కుంట చుట్టూ కందకం తీసి చుట్టు మొక్కలతో (జియో)ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందడంతో పాటు ఈ ప్రాంతం ఆక్రమణకు గురికాకుండా వరదల నుండి రక్షణ గా నిలుస్తుందని ఇట్టి ఏర్పాటు కు అంచనాలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పుప్పాలగుట్ట శ్మశాన వాటిక వద్ద పొదలు భూషేష్ శుభ్రం చేయించాలని మేయర్ అన్నారు. శివ నగర్ వాటర్ ట్యాంక్ ప్రాంతం లో సందర్శించి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించిన మేయర్ హాజరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి తగు సూచనలు చేస్తూ వర్షాకాలం నేపథ్యంలో సిబ్బంది తప్పకుండా రక్షణ కోసం రెయిన్ కోట్లు ధరించాలని, పారిశుద్య సిబ్బంది కోసం వర్షాకాలంలో రెయిన్ కోట్లతో పాటు చలికాలంలో రక్షణ కోసం స్వెటర్లు వేసవికాలంలో టోపీలను బల్దియా అందించిందని దీనితో పాటు సిబ్బంది వ్యక్తిగత రక్షణ కోసం పి పి పి కిట్లను అందిస్తున్నామని వాటిని ధరించి ఆరోగ్య సంరక్షణ చేసుకుంటూ విధులు నిర్వహించాలని ప్రతి రోజు నాలుగు సార్లు సమయం ప్రకారం అటెండెన్స్ నమోదు చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సి పి ఖలీల్ డి ఈ సారంగం సానిటరీ సూపర్ వైజర్ లు నరేందర్ భాస్కర్ ఏ ఈ మేనకా తదితరులు పాల్గొన్నారు.

## మాత్రా, సర్వమంగళ అవతారాల్లో దర్శనం



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర చిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పదమూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం|| 05-00లకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాక్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని "మాత్రా" గాను షోడశీ క్రమాన్నీ అనుసరించి జ్ఞానశక్తిని "సర్వమంగళ" గాను అలంకరించి పూజారాధనలు జరిపారు. దశమహావిద్యలలో అద్యవిద్యయైన సపర్యా క్రమంలో త్రయోదశికి అధిదేవత మన్మథుడు పంచతన్మాత్రల నుండి పంచభూతములు పుట్టినవి. పంచభూతముల యందు అనగా ఆకాశ వాయు. తేజో జల, పృథ్వీ యందు వాటి సూక్ష్మాంతరములైన గుణములు వరుసగా శబ్ద, స్పర్శ రూప, గంధముల రూపమున అమ్మవారు వ్యాపించి యున్నది. అట్టి సమస్త జీవుల సర్వేంద్రియుల యందు ఆధార శక్తియై అమ్మవారు వ్యాపించి యున్నది. అట్టి అమ్మవారి యొక్క ఒక్క విభూతియే ఈ మాత్రా సర్వమంగళా నిత్యా అమ్మవారు భక్తులకు సమస్త మంగళములను, శుభములను ప్రాప్తింపజేస్తుందని ఆలయ ప్రధానార్థకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. గురువారం రోజున తెల్లవారు జామున గం.ఎ 03-00ల నుండి నిత్యాహ్నికం నిర్వర్తింపబడిన అనంతరం అమ్మవారికి పలువిధములైన శాకములతో శాకంభరీ అలంకారము ప్రారంభమగును అట్టి అలంకారము ఉదయం గం|| 09-00ల వరకు జరుగును. అలంకారము జరుపుచున్న సందర్భములో భక్తులు అమ్మవారిని దర్శించుకొనుట వీలువడదు. అమ్మవారి అలంకారమునకు సుమారు 6 గంటల వ్యవధి పట్టును. అలంకారము అరుపుచున్న సందర్భములో అమ్మవారిని దర్శించుకొనుటకు వీలుకాదు అలంకారము జరుపబడిన పిమ్మట పూజానంతరం ఉదయం గం.ఎ 09-00ల నుండి సర్వదర్శనమునకు భక్తులను అనుమతించబడును. భక్తుల సౌకర్యార్థం సర్వదర్శనంతో పాటు విశిష్ట దర్శనం, అతి శీఘ్ర దర్శనం, ధర్మ దర్శనం క్యూలైన్లు యధాపూర్వం ఏర్పాటు చేయడమైనది. దివి: 10-07-2025 గురువారం రోజున ఉదయం గం|| 09ల నుండి మాత్రమే భక్తులకు శ్రీ భద్రకాళి అమ్మవారి శాకంభరీ విశ్వరూప దర్శనం ప్రారంభమై రాత్రి వరకు ఉండును. ఈ సందర్భంగా భక్తుల రాకను పురస్కరించుకొని చేయవలసిన భద్రతా ఏర్పాట్లు ప్రభుత్వ శాఖల నుండి జరుపబడ్డాయి. తేది: 10-07-2025 గురువారం రోజున ఉదయం గం|| 11-00లకు వ్యాసపూజ, మహా పూర్ణాహుతి, బనిప్రధానం, అవబృథంతో శాకంభరీ ఉత్సవ పరిసమాప్తి జరుగుతుంది. మంగళవారం శ్రీ లక్ష్మీవెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో సుమారు 10 వేలమంది భక్తులు అమ్మవారికి కూరగాయలు సమర్పించుటకు వరంగల్ ఓసిటీ నుండి భద్రకాళి దేవాలయము వరకు భారీ ర్యాలీగా తరలి వచ్చి సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి. దేవాలయ ధర్మకర్తలు శ్రీయుతులు తనుపునూరి వీరస, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, శ్రీమతి నార్ల సుగుణ, తొగరు క్రాంతి, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయములో భక్తులకు ఏర్పాటు చేసిన నూతన క్యూలైన్లు బారికేడింగ్ పరిశీలించిన వరంగల్ ఏ.ఎస్.పి శ్రీ శుభం ప్రకాష్ మట్వాడ సి.ఐ శ్రీ గోపి తదితరులు.



## ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**పరకాల నీలగిరి వార్త.**
మంగళవారం దామెర మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే మంజూరు అయిన ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తిచేసెలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వారం రోజుల్లోగా ప్రారంభించకుంటే వారి మంజూరు ని రద్దు చేసి, అర్హత కలిగిన వారికి ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై నిర్లక్ష్యం వహించవద్దని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లు నిర్మించుకొని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించేలా ప్రోత్సహించాలని అధికారులను కోరారు.

## శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు

**హుండీలో 45 వేల 606.రూ నగదు కానుకలు**



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
వరంగల్ ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి మహా పర్వదినంన కురుమ కులస్తులు శ్రీ బీ రన్న స్వామి దేవుని బోనాల జాతరలో పాల్గొని స్వామి వారికి దర్శించి భక్తులు హుండీ లో వేసిన కట్న కానుకలను చైర్మన్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో దేవాలయంలో ధర్మకర్తల మండలి లెక్కించినారు చైర్మన్ మరుపల్ల రవి మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకుని తమ కోరికలు నెరవేరినందుకు భక్తులు నగదు వస్తు రూపేనా హుండీ లో వేసినారని అట్టి హుండీలను లెక్కించగా 45 వేల 606 రూపాయలు నగదు అక్క మహంకాళి కామరాతి దేవతలకు తమ కోరికలు నెరవేరీ నందులకు భక్తులు గౌడ సంతోష్ సౌమ్య దంపతులు బంగారు పుస్తెలను మట్టెలను సమర్పించినారు ఉర్సు బీరన్న బోనాల జాతర విజయవంతం కావడానికి అన్ని విధాల సౌకర్యములు ఏర్పాటు చేసిన మహానగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ బాజ్ పాయ్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసిన ఏసీపి శుభం ప్రకాష్ మిల్స్ కాలనీ సిఐ బొల్లం రమేష్ ఎస్సై శ్రీకాంత్ సురేష్ సాంబయ్యలతో పాటు పోలీస్ సిబ్బందికి కరీమాబాద్ ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ ఏడి పాలడుగు చంద్రమౌళి ఏ ఈ దేవరాయ సంపత్లకు ధర్మకర్తల మండలి కృతజ్ఞతలు తెలియజేసినారు ఉండి లెక్కింపులో ధర్మకర్తలు మిర్యాల కుమారస్వామి మండల ప్రమీల గౌడ కోటేశ్వర్ మరుపల్ల గౌతం పూజారి బలభద్ర భాస్కర్ లు ఉన్నారు.

## వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి స్థానిక ప్రభుత్వ ఆకారపు వీరలక్ష్మి పాఠశాలలో మొక్కలు నాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది ప్రతి ఒక్కరూ వారి నివాసాలలో కార్యకలాపాలలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రాజు, ఉపాధ్యాయులు కవిత, శోభారాణి, రాధిక, శ్రీధర్, వాసుదేవ్ అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**నీలగిరి వార్త ఇల్లందు ప్రతినిధి:**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉమ్మగాని హరీష్ అన్నారు. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి, రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగంగా ప్రబలుతున్న సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవాలన్నారు. ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో రోజురోజుకు పెరుగుతున్న ఓపి పేషెంట్లను చూడడానికి అదనంగా డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని, రోగులకు న్యాయమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఈర్ల రవి, మండల కార్యదర్శి అనిల్ యాదవ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ యాకేష్, నాయకులు గణేష్, శివ, అన్వేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**ఇల్లందు నీలగిరి వార్తా ప్రతినిధి:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో స్థానిక జగదాంబ సెంటర్ నందుగల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ గృహాలను నిర్మించిన మహానుభావుడని కొనియాడారు. పేద ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించి ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో దేవుడయ్యారన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వైయస్సార్ ఆశయాల సాధన కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జాఫర్, సుదర్శన్ కోరి, మడుగు సాంబమూర్తి, మాజీ వైస్ చైర్మన్ జానీ పాషా, మాజీ వార్డు కౌన్సిలర్లు ఆజాం, అంకెపాక నవీన్ కుమార్, ఇమామ్, యాకూబ్, ఎల్ కృష్ణ, జెట్టి కృష్ణ, బొళ్ళ సూర్యం, చల్ల శ్రీనివాస్, గందే సదానందం, గుండంపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**




**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల సంక్షేమమే ధ్యేయంగా ఈనెల 1 నుండి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 11వ విడత ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాల కార్మికులు భిక్షాటన వెట్టిచాకిరీల నుంచి చిన్నారులకు విముక్తి కల్పించి వారికి పునరావతం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాలు, హెూటళ్లు, పరిశ్రమల్లో పనిచేస్తున్న బాల కార్మి కులను గుర్తించి వారిని బాలసదనంలో చేర్పించాలన్నారు. 14 సంవత్సరాల్లోపు పిల్లలతో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. మార్కెట్, ఇటుకల తయారీ, స్టోన్ కంపెనీలు, క్రషర్ కంపెనీల్లో పనిచేస్తున్న బాలకార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలని, ఆ దిశగా బాలల రక్షణకమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. బడికి దూరంగా ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు.ఏనుమాముల మార్కెట్ ప్రాంతంలో మార్కెటింగ్, కార్మిక శాఖల అధికారులు సర్వే నిర్వహించి కార్మికుల పిల్లలను గుర్తించి వారి మాతృభాషలో విద్య నేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జులై 1వ తేదీ నుండి నేటి వరకు 30 మంది బాల కార్మికులను రక్షించి వారిని శిక్షించే ఇప్పించడం, పునరావాసం కల్పించడం జరిగిందని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జడ్పీ సీఈఓ రామిరెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు , విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ వసుధ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, చైల్డ్ లైన్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కుల వివక్షతో ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి





**ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:**
కుల బహిష్కరణ చేయడంతోపాటు కుల వివక్షతో ఇబ్బందులు పెడుతున్న వారిపై అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఇల్లందు మండలం పాత పూసపల్లి తిలక్ నగర్ గ్రామ పంచాయతీకి చెందిన ఐదు కుటుంబ సభ్యులు ముడిగె రాములు, ముడిగె సీత, ముడిగె సుగుణ, ముడిగె లక్ష్మీనారాయణ, ముడిగే సత్యనారాయణలు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వజ్జ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా ఐదు కుటుంబాలు తమ తాతలు తండ్రుల కాలం నుండి పాత పూసపల్లి గ్రామంలో మా కుటుంబాలకు సంబంధించిన 8. 1/2 ఎకరాల వ్యవసాయ భూమిలో సేద్యం చేస్తూ జీవనాన్ని సాగిస్తున్న క్రమంలో మా భూమి పై కుంజ రాంబాబుకు చెందిన కుమారులు కుంజా నరేష్, కుంజ వినోద్ తోపాటు వారి తల్లి కుంజా భారతి మా భూమి పై హక్కు ఉన్నదని అక్రమంగా కబ్జా చేయడానికి మా పైకి వచ్చి భూమిపై అడ్డు తగిలారని ఆరోపించారు. అందులో భాగంగా కుల పెద్దలు, గ్రామ పెద్దలుగా చలామణి అవుతున్న వర్స అవినాష్ (పటేల్), సూర్ణపాక వెంకటనారాయణ (దొర), పర్స పుల్లయ్య, కుంజా వీరస్వామి, స్వర్ణపాక సత్యనారాయణ (లాయర్), సూర్నబాక కృష్ణ, కుంజా నరేష్, కుంజ వినోద్, కుంజ భారతి, కుంజ వీరస్వామి, సూర్నబాక సుజాత (వీడిఏ), సోది వెంకటమ్మ, సూర్నబాక ముత్యం బాయి, సూర్నబాక శాంతి, గుమ్మడి గురవమ్మ, కల్తీ సోమమ్మ, పోనక వీరమ్మ , కుంజ లక్ష్మీనరసమ్మ, గుమ్మడి రామ్ కుమార్, సూర్యబాక ప్రసాద్ పంచాయితీలు పెట్టగా మాకు సంబంధించిన భూమిని వారికే ఇవ్వాలని బలవంతపు తీర్పును ఇవ్వగా ఆ తీర్పును మేము వ్యతిరేకించినందుకు మమ్ములను కులం నుండి కుల పెద్దలు గ్రామస్తులు వెలి వేశారన్నారు. ఆనాటి నుండి దాదాపు సంవత్సర కాలంగా నేటి వరకు గ్రామంలో జరిగే శుభ, అశుభ కార్యాలకు మమ్ములను పిలవక పోవటమే కాకుండా గ్రామంలో జరిగే వందరోజుల పనులకు ఇతర వ్యవసాయ పనులకు మమ్ములను పిలవకుండా హీనంగా చూసే పరిస్థితికి తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు కూడా మాకు రాకుండా అడ్డుకోవడంతో మా కుటుంబంలోని ముడిగె రాములు భార్య రామలక్ష్మి ఎంతో మనోవేదనకు గురై మృతిచెందగా ఈ విషయాన్ని గ్రామస్తులకు పెద్దమనుషులకు సమాచారం ఇచ్చినా రాకపోగా మృతిచెందిన రామలక్ష్మిని చూడటానికి వచ్చే వారిని సైతం అడ్డుకున్నారని అన్నారు. కనీసం మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు కూడా అత్యంత బాధాకరంగా మా కుటుంబమే చేసుకునే దారుణ పరిస్థితికి గ్రామ పెద్దలు కుల పెద్దలు తీసుకొచ్చారన్నారు. సాంకేతికంగా ఎదుగుతున్న నేటి రోజుల్లో కుల బహిష్కరణ, కుల విపక్షతను ప్రేరేపిస్తున్న వారిపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## సమ్మెకు సన్నద్ధమవుతున్న ఏఐటియుసి




**నీలగిరి వార్త ఇల్లందు ప్రతినిధి:**
జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే సారయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ, దాని అనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్పొరేట్ పెట్టుబడి దారుల ప్రయోజనాలు నెరవేర్చేందుకు కార్మిక వ్యతిరేక 4 లేబర్ కొడ్లు తీసుకురావడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని, రైతాంగం పని నుంచి అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కష్టజీవులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్,ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉడుత అయిలయ్య, బంధం నాగయ్య, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో విజ్ఞానతృష్ణ ను పెంచే ఉపకరణాలు ఏర్పాటు చేయండి



**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లో పర్యటన.**

**హనుమకొండ నీలగిరి వార్త.**
విద్యార్థుల్లో విజ్ఞానతృష్ణ ను పెంచే ఉపకరణాలు ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం నగర పరిధిలో గాక బాల సముద్రంలోని గ్రేవి యార్డ్ తో పాటు ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాలలోని పార్క్ వరంగల్ ప్రాంతం లోని కోట చెరువు చిన్న వడ్డేపల్లి చెరువు ఎంహెచ్ నగర్ పార్క్ క్రిస్టియన్ కాలనీ కమ్యూనిటీ హాల్, పార్క్,నర్సరీ ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హన్మకొండ పరిధిలో గ్రీవెన్స్‌లో అందిన ఫిర్యాదు మేరకు 30 వ డివిజన్ బాలసముద్రంలోని గ్రేవీ యార్డ్ ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి వాస్తవ స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాల లో గల సైన్స్ పార్క్ ను కమిషనర్ సందర్శించి పార్క్ లో ఏర్పాటుచేసిన ఉపకరణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు సూచనలు చేస్తూ గ్రీనరీ ఏర్పాటు తో పాటు విద్యార్థుల్లో మరింత సృజనాత్మకతను పెంపొందించే సైన్స్ సంబంధ ఉపకరణాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందో పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.
అనంతరం వరంగల్ ప్రాంతం లోని చిన్న వడ్డేపల్లి చెరువు ఏం హెచ్ నగర్ పార్క్ కోట చెరువు క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ తో పాటు క్రిస్టియన్ కాలనీ పార్క్ నర్సరినీ పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ క్రిస్టియన్ కాలనీ నర్సరీ లో పర్యటించి పెంచబడుతున్న మొక్కల వివరాలు నర్సరీ సామర్థ్యం తదితర వివరాలు అడిగి తెలుసుకొని మొక్కల పెంపకం కోసం నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల కొమ్మల కిషన్ వస్కుల బాబు సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి ఈ ఈ లు రవికుమార్ శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ లు రాజ్ కుమార్ రవి కిరణ్ రంగా రావు సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ ఏ ఈ లు హరి కుమార్ రాగి శ్రీకాంత్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా మొక్కలు నాటాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.**

**హార్టికల్చర్ మెప్మా అధికారులతో సమావేశం.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
బల్దియా వ్యాప్తం గా విస్తృతం గా మొక్కలు నాటాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు.మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్‌లో హార్టికల్చర్ మెప్మా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వన మహెూత్సవం కార్యక్రమం లో భాగం గా మెప్మా సి ఓ లు ఆర్ పి లు డివిజన్ కార్పొరేటర్ ల ఆధ్వర్యం లో ప్రతి ఇంటికి మొక్కలు అందజేయాలని బల్దియా పరిధిలోగల నియోజక వర్గాల్లో టి ఎల్ ఎఫ్ ల ద్వారా ఇందిర మహిళా సంబురాలు ప్రతి నియోజక వర్గాల్లో జరగాలని ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం తో పాటు ,ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరిన ఎస్ హెచ్ జీ మహిళల విజయ గాథలను స్వయం గా వారే తెలియజే యాలని స్వీయ వ్యక్తీకరణ చేయాలని ఇట్టి కార్యక్రమం లో భాగంగా టి ఎల్ ఎఫ్ లకు బ్యాంకు లింకేజీలు అందించేలా చూసి వారికి ఆర్థిక భరోసా కల్పించాలని, ప్రతి ఇంటికి అర్బన్ ప్రాంతంలో ఐతే 4 మొక్కలు విలీన గ్రామాలలో ఐతే 6 మొక్కలను అందజేయడం జరుగుతుందని అట్టి మొక్కలను నాటి సంరక్షించేలా చూడాలని ఏవేన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని నగర పరిధి లోని కుంటలు నీటి కొలను చుట్టూ ఈత చెట్లు నాటాలని వన మహెూత్సవం కార్యక్రమం లో భాగం గా బల్దియా పరిధి లో 15 లక్షల మొక్కలను నాటడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఖచ్చితం గా లక్ష్యాన్ని చేరుకునేలా చూడాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి టిఎంసి రమేష్ సి ఓ లు ప్రవీణ్ సకినాల రమేష్ రాజ్ కుమార్ శ్రీలత రజిత శ్రీనివాసులు గుండు రమ సఫియా హారికల్చర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమ్మెను జయప్రదం చేయండి



**ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:**
నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక లోకం జయప్రదం చేయాలని, 8 గంటల పని దినాలను కొనసాగించాలని షికాగో లో కార్మికుల రక్తతర్పణంతో సాధించుకున్న 8గంటల పనిని యాదస్థితిలో కొనసాగించాలని వ్యవస్యాయ కార్మిక సంఘము జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి కిరణ్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఎస్‌ఎ నబి, ఇద్వ జిల్లా నాయకులు ఆలేటి సంధ్య పిలుపునిచ్చారు. దేవులపల్లి యాకయ్య నగర్ శాఖలో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశం మన్నే మోహనరావు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ వ్యాప్తంగా జరిగే సమ్మెలో కార్మికుల హక్కులను కాపాడుకోవాలని అందరం ఎ ఈ పోరాటంలో పాల్గొని జయప్రదం చెయ్యాలని తెలిపారు. కార్మిక హక్కులను కాలరాస్తే సాహించేది లేదని తేల్చిచెప్పారు. బీజేపీ కార్మికులపై అవలంబిస్తున్న నిరంకుశ వైఖరిని వ్యతిరేకించాలని అన్నారు.

## రైతుల మేలుకోసం పరితపించిన ప్రజా నాయకుడు వైయస్సార్



**ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:**
రైతుల మేలు కోసం పరితపించిన గొప్ప నాయకుడు వైయస్సార్ అని ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు అన్నారు. వైయస్సార్ జయంతి సందర్భంగా మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఆజాద్ నగర్‌లో మంగళవారం వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నం, నాయకులు తాటి బిక్షం, కృష్ణ ప్రసాద్, చెన్నూరి కృష్ణ, ఆర్ఎం కిరణ్, దనసరి రాజు, ఈసం లక్ష్మణ్, పాయం స్వాతి, పూనమ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

**సమ్మెకు మద్దతుగా వరంగల్ చౌరస్తాలో కమ్యూనిస్టు , విప్లవ పార్టీల ధర్నా.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
కేంద్రంలోని బిజెపి కూటమిమోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈరోజు వివిధ కమ్యూనిస్టు పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. వారుమోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ పార్టీగ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య నాయకత్వం వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి బా షుమియా సిపిఎం జిల్లా నాయకులు సింగారపు బాబు ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎలకంటి రాజేందర్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి ఆర్ ఎస్ పి పార్టీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ లు మాట్లాడారు.మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి దేశ కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారీ వర్గాలకుకట్టు బానిసలుగా మార్చేస్తుందని వారు ఆరోపించారు భారత ప్రభుత్వ సంస్థలను బడా కార్పొరేట్ దోపిడిదారులైన అంబానీ ఆదానీలకు ఒక్కొక్కటి కట్టబెడుతున్నదని మొత్తం ప్రైవేటుపరం చేయుటకు కుట్ర చేస్తున్నదని వారు విమర్శించారు ప్రభుత్వ రంగంలో ఉన్న పరిశ్రమలలో 51 శాతానికంటే ఎక్కువ వాటా ఈ కార్పొరేట్ దోపిడిదారులకు అప్పచెప్పుతున్నదని వారు ధ్వజమెత్తారు.ఇదే కాక గ్రామీణ ప్రాంతాల్లో 60% పైగా ప్రజలు ఆధారపడుతున్న వ్యవసాయ రంగం కూడా ప్రైవేట్ దోపిడిదారులకు బహుళజాతి సంస్థలకు మోడీ ప్రభుత్వం అప్పజెప్పుతున్నదన్నారు. ఈ మధ్య కాలంలోనే నూతన జాతీయ మార్కెట్ విధానాన్ని తీసుకువచ్చి గ్రామీణ ప్రజలను కూడా తమ భూముల్లోనే కట్టు బానిసలుగా చేయడమే మోడీ ప్రభుత్వ లక్ష్యమని వారు దుయ్య బట్టారు. అధిక ధరలు పెరుగుతున్న పేదరికం మరిపించేందుకు దేశ ప్రజలలో మత వైశ్యామ్యాలను పెంచుతున్నదని వారన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ రంగాన్ని రక్షించుకొనుటకు కార్మిక హక్కులను కాపాడుకొనుటకు జరుగు సమ్మెలో కార్మిక కర్షక ఉపాధ్యాయ ఇతర వర్గాల ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ సిపిఎం జిల్లా నాయకులు ఆరూరి కుమార్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావుఎం సి పి ఐ యు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ దండు లక్ష్మణ్ వల్ల దాసు దుర్గయ్య ఎండి బషీర్ మైదం పాణి దడిగల సాంబయ్యలతోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

